సాక్షి 24|7

విశాఖ సిటీ

సోమవారం 28-8-2017



వాన వెల్లువ

వర్షం కుమ్మేసింది.. రోజూ ఊరిస్తున్న వరుణుడు ఆదివారం కరుణించాడు. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మబ్బులు కమ్ముకుంది. కాసేపటికే జోరున వర్షం మొదలైంది. రాత్రి వరకూ తెరలు తెరలుగా అలా కురుస్తూనే ఉంది. దీంతో నగరంలోని రోడ్లు, వీధులు జలమయమయ్యాయి. పల్లపు ప్రాంతాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. భారీ వర్షానికి పలుచోట్ల వినాయక మంటపాలు తడిసి ముద్దయ్యాయి. ఆదివారం రాత్రి వరకు వాల్తేరులో 2.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది.

20లో



కోస్టల్ బ్యాటరీ వద్ద సాగరతీరంలో వినాయక విగ్రహాల నిమజ్జనం

బైబై గణేశా..

- నిమజ్జనాలు ప్రారంభం
- సాగరతీరంలో సందడి


అందంగా అలంకరించి.. పత్రి పుష్పాలతో పూజించి.. కుడుములు ఉండ్రాళ్లు నైవేద్యం పెట్టి మురిసిపోయిన భక్తులు మూడో రోజు ఆదివారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎంతో అపురూపంగా విగ్రహాలను పట్టుకొని వచ్చి సముద్ర జలాల్లో కలిపారు. ఈ సందర్భంగా పిల్లలు, యువతీ యువకులతో సాగర తీరంలో కోలాహలం నెలకొంది.

6లో

మత్తు ముంచేస్తోంది..

ఇంటర్‌లో అలవాటవుతోంది.. డిగ్రీలో బానిసలుగా చేసుకుంటోంది.. డ్రగ్స్ మహమ్మారి విశాఖలో విస్తరిస్తోంది.. మత్తులో మునిగితేలుతున్న వారిలో ధనికుల పిల్లలే అధికంగా ఉంటున్నారని, వారిలో విద్యార్థినులు కూడా వచ్చి చేరుతున్నారని పోలీసుల విశ్లేషణ.

డ్రగ్స్‌కు బానిసలయ్యాక వాటి కొనుగోలుకు అవసరమైన డబ్బు చేతిలో లేకపోతే చోరీలకు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారే 80 శాతం మంది ఉంటున్నట్టు చెబుతున్నారు.



వన్‌టౌన్‌లోని ఏవీఎన్ కాలేజీ, జాలరిపేట, సున్నపు గ్రౌండ్స్, రైల్వే స్టేడియం, పెదవాల్తేరు ఆర్టీసీ బస్ డిపో, జ్ఞానాపురం, సిరిపురం, కాన్వెంట్ జంక్షన్, చావులమదుం, తాటిచెట్లపాలెం, గోకుల్‌పార్క్ తదితర ప్రదేశాలు మాదకద్రవ్యాలకు ఆలవాలంగా మారాయి. ఫోన్ చేస్తే దళారులు మత్తునిచ్చే ఈ ఇంజక్షన్లను ఆయా ప్రాంతాలకు తీసుకెళ్లి ఇస్తారు.

మత్తెక్కించే ఇంజక్షన్లను విక్రయించే ముఠా పట్టుబడడంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వైద్యం కోసం వినియోగించే వీటిని అక్రమార్కులు అత్యధిక ధరలకు అమ్ముతున్నారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వీటిని దిగుమతి చేసుకుంటున్నట్టు సమాచారం.

2లో

మాస్టార్లు

గొట్టేటి రవి, చక్రవర్తిలకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



సెంటర్‌స్ప్రెడ్‌లో..

టౌన్ ప్లానింగ్‌లో ప్రక్షాళన

రేపు బదిలీలు.. భారీ మార్పులు!

3లో

యువతకు ఒడిశా మత్తు!

- పొరుగు రాష్ట్రాల నుంచి ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లు
- సిటీని అడ్డాగా మార్చుకున్న ముఠాలు


పోలీసులు స్వాధీనం చేసుకున్న ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లు

సాక్షి, విశాఖపట్నం:

విశాఖ మహా నగరంలోకి పొరుగు రాష్ట్రాల నుంచి 'మత్తు' విస్తృతంగా దిగుమతి అవుతోంది. వీటిలో మత్తెక్కించే ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లదే అగ్రస్థానంగా ఉంటోంది. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత కోసం ఇబ్బడి ముబ్బడిగా వీటిని నగరానికి రవాణా చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఈ ఇంజక్షన్లపై నియంత్రణ ఉండడం, వాటి ధర కారుచౌకగా ఉండడం వెరసి అక్రమార్కులు వీటిని ఎంచుకుంటున్నారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఈ ఇంజక్షన్లను సరఫరా చేస్తున్నారు. నగరంలో ఎంపిక చేసుకున్న రహస్య స్థావరాల్లో వీటిని పెద్దఎత్తున నిల్వ ఉంచుతున్నారు. కొంతమంది మందులషాపుల్లోనూ పరిమితికి మించి ఉంచి విక్రయాలు సాగిస్తున్నారు. మహిళల ప్రసవ సమయంలోను, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి నొప్పి తెలియకుండా మత్తునిచ్చేందుకు వైద్యులు ఈ ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లు చేస్తుంటారు.

యువత వీటిని మత్తు కోసం వినియోగిస్తుండడంతో ప్రభుత్వం వీటి విక్రయాలపై ఆంక్షలు విధించింది. వైద్యుల ప్రిస్క్రిప్షన్ మేరకే ఈ ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లు విక్రయించాలని నిబంధన పెట్టింది. వీటి అమ్మకాలపై ఆంక్షలుండడంతో ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లకు కొరత ఏర్పడింది. ఈ ఇంజక్షన్ ఎమ్మార్పీ ధర రూ.6కి మించదు. కానీ డ్రగ్స్‌కు అలవాటు పడ్డవారు వీటిని బ్లాక్‌లో రూ.100 నుంచి 150కు కూడా కొనుగోలు చేస్తుంటారు. ఎంతో లాభసాటిగా ఉండడంతో కొంతమంది ఈ ఇంజక్షన్ల అక్రమ రవాణా మార్గాన్ని ఎంచుకున్నారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో వీటిపై నియంత్రణ తక్కువగా ఉండడంతో అక్కడ నుంచి విశాఖకు తరలిస్తున్నారు. రైళ్లు, కార్లు, బస్సుల్లో వీటిని రవాణా చేస్తున్నారు. ఇక్కడ స్థానికంగా ఉన్న బ్రోకర్ల ద్వారా వీటిని వారు చెప్పిన ప్రాంతానికి తీసుకెళ్లి ఇస్తున్నారు. వీరు సూటు, బూటు వేసుకుని చూడడానికి టిప్‌టాప్‌గా ఉంటూ ఎవరికీ అనుమానం రాకుండా ఎగ్జిక్యూటివ్‌ల్లా కనిపిస్తారు. దీంతో పోలీసుల నుంచి తప్పించుకుంటున్నారు.

ఫోర్ట్‌విన్ ఇంజక్షన్ల అక్రమ విక్రయ ముఠాల సభ్యులు అడపాదడపాగానే పోలీసులకు చిక్కుతున్నారు. విశాఖ నగరంలో పదుల సంఖ్యలో ఇలాంటి ముఠాలున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా శనివారం కాన్వెంట్ జంక్షన్లో ఫోర్ట్‌విన్ ఇంజక్షన్లను విక్రయిస్తున్న ఒడిశా ముఠాను హార్బర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 174 ఇంజక్షన్లు, రూ.53,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ తర్వాత విశాఖే..

హైదరాబాద్ తర్వాత విశాఖలో అత్యధికంగా యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నట్టు ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఇంటర్మీడియట్‌లో సాదాసీదాగా ఆరంభమై ఇంజినీరింగ్‌కు వెళ్లేసరికి బానిసలుగా మారిపోతున్నారు. ఇలా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్న వారిలో ధనికుల పిల్లలే అధికంగా ఉంటున్నారు. విశేషమేమిటంటే డ్రగ్స్‌కు బానిసలవుతున్న వారి జాబితాలోకి విద్యార్థినులు కూడా వచ్చి చేరుతున్నారు. తొలుత వారానికి ఒక ఇంజక్షన్‌తో మొదలుపెట్టి అంచెలంచెలుగా రెండు, మూడు ఇంజక్షన్లు కూడా తీసుకుంటూ బానిసలవుతున్నారు. మోచేతి వద్ద నరానికి స్వయంగా చేసుకున్నాక కొద్ది నిమిషాలకే మత్తులో తేలిపోతారు. ఇంకా కిక్కు కావాలనుకునే వారు సిగరెట్‌లో గంజాయి కుక్కి సేవిస్తుంటారు. డ్రగ్స్‌కు బానిసలయ్యాక వాటి కొనుగోలుకు అవసరమైన డబ్బు చేతిలో లేకపోతే చోరీలకు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారే 80 శాతం మంది ఉంటున్నట్టు చెబుతున్నారు. డ్రగ్స్ సేవించిన వారికి ధైర్యం వస్తుందని, దానివల్ల కుటుంబ సభ్యులనే కాదు.. ఇతరులను బ్లాక్ మెయిల్ చేయడానికి వెనకాడరని, ఇది నేర స్వభావానికి దారితీస్తుందని మానసిక వైద్య నిపుణులు విశ్లేషిస్తున్నారు.



చాపరాయిలో పర్యాటకుల సందడి

డుంబ్రిగుడ (అరకులోయ):

ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద ఆదివారం మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలి రావడంతో చాపరాయి జలపాతం కళకళలాడింది. కుటుంబ సమేతంగా తరలివచ్చి చిన్నా, పెద్ద జలపాతంలో ఆడిపాడి ఉల్లాసంగా గడిపారు.

సీసాలో సూక్ష్మ వినాయకుడు

మాడుగుల రూరల్: మండలంలో కేజే పురం గ్రామానికి చెందిన శరగడం గంగా వరప్రసాద్ మూడంగుళాల సీసాలో తయారు చేసిన వినాయకుడు, వెంకటరమణమూర్తి ప్రతిమలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. లక్క ఉపయోగించి చిన్న చిన్న పరికరాలతో వినాయక రూపును తీర్చిదిద్దాడు. 108లో ఎమర్జెన్సీ టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వరప్రసాద్ గతంలో తాను సుద్దముక్కలు, పెన్సిల్ ముల్లులు, సబ్బుబిల్లలపైనా బొమ్మలను రూపొందించినట్టు తెలిపాడు.


సీసాలో లక్కతో రూపొందించిన వినాయకుని ప్రతిమ

విద్యా వ్యవస్థ పరిరక్షణలో ప్రభుత్వం విఫలం

ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం


సదస్సులో ప్రసంగిస్తున్న బాలసుబ్రహ్మణ్యం

అనకాపల్లి టౌన్: విద్యా వ్యవస్థ పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమని విద్యా వికాస వేదిక రాష్ట్ర కన్వీనర్, పి.ఎఫ్ ఫ్లోర్‌లీడర్, ఏలూరు ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలో వివేకానంద చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యా వికాస వేదిక అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హ క్కు కల్పించాలని కోరారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి పి.రాధారాణి, సిటీ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కె.వి.పి.ఎస్.ప్రకాశరావు, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకుడు జి.సింహాద్రప్పుడు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కె.కె. జాజులు, హిమశేఖర్ విద్యాసంస్థల అధినేత కొణతాల జనార్దన్, వివిధ ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల నియంత్రణకు ప్రత్యేక చట్టం..

నర్సీపట్నం: రాష్ట్రంలో విద్యావ్యవస్థ అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పట్టభద్రుల ఎమ్మెల్సీ విఠలపు బాలసుబ్రహ్మణ్యం విమర్శించారు. ఆయన నర్సీపట్నం విచ్చేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు కార్పొరేట్ పాఠశాలలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం నియంత్రణ కొరవడిందని, వీటి నియంత్రణకు ప్రభుత్వం చట్టం తీసుకురావాలన్నారు. సర్వీసు రూల్స్ జాప్యంతో విద్యాశాఖలో పర్యవేక్షణ వ్యవస్థ దెబ్బతిందన్నారు. గిరిజన, మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీ విషయంలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు విషయమై కేంద్రం నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ప్రభుత్వం కోర్టుకు వెళ్లేం దుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల చిన్న పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందన్నారు. కమిటీ వేసి విద్యా వ్యవస్థ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరితే ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రభుత్వ విద్యను పటిష్ట పరిచేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. పదివేల మందితో విజయవాడలో ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. ఈనెలాఖరులోగా ముసాయిదా రూపొందిస్తున్నట్టు చెప్పారు. ప్రైవేటు, కాంట్రాక్టు లెక్చర్లకు ఉద్యోగ భద్రత, రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నేత జి. సింహాద్రప్పుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంఎస్‌వీఎస్.వర్మ, పి.రాధారాణి ఉన్నారు.

అధ్వాన రహదారిని మెరుగుపర్చాలని ధర్నా

అనకాపల్లి: అనకాపల్లి – ఆనందపురం రహదారిలో ఏర్పడిన గోతులు, అధ్వాన స్థితిగతులను నిరసిస్తూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షుడు కె.శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ రోడ్డుపై రాకపోకలను అడ్డుకోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న రూరల్ సీఐ రామచంద్రరావు, ఎస్‌ఐ ఆదినారాయణరెడ్డిలు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో శ్రీను మాట్లాడుతూ అనకాపల్లి – ఆనందపురం రహదారిలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఈ మార్గంలో వారానికి ఒకట్రెండు రోడ్డు ప్రమాదాలు జరగడంతో పాటు మరణాలు పెరుగుతున్నాయన్నారు. ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. 2014లో రోడ్డు అధ్వాన స్థితిపై హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన మేరకు రూ.20 కోట్లతో దాని నిర్వహణకు కాంట్రాక్టు అప్పగించారని తెలిపారు. అయితే మూడేళ్లకే ఈ రహదారి అధ్వానంగా మారిందని, దీనికి కాంట్రాక్టర్ బాధ్యత వహించడంతో పాటు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ రామచంద్రరావుకు వినతిపత్రం అందించారు.


సీఐ రామచంద్రరావుకు వినతిపత్రం అందిస్తున్న సంస్థ అధ్యక్షుడు శ్రీను

యువకుడి నిజాయితీ

అనకాపల్లిటౌన్: మండలంలోని అల్లిఖానుడుపాలెనికి చెందిన ఓ యువకుడు తనకు దొరికిన పర్స్‌ను పోగొట్టుకున్నవారికి అప్పగించి తన నిజాయితీని నిరూపించుకున్నాడు. పట్టణంలో రామచంద్ర థియేటర్ జంక్షన్‌లో అల్లిఖానుడుపాలేనికి చెందిన నరాలశెట్టి దివాకర్‌కు ఆదివారం ఓ పర్స్ దొరికింది. అందులో రూ.1600 నగదు ఉంది. పర్స్‌లో ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా మండలంలోని రామభద్రపురానికి చెందిన బొమ్మిరెడ్డిపల్లి జానకిదిగా గుర్తించారు. పర్స్‌లో ఉన్న నగదును విశ్రాంతి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శేషగిరిరావు చేతులమీదుగా జానకికి అందజేశారు.


జానకికి నగదును అందిస్తున్న దివాకర్

సాయి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



గోశాలలో గోవుకు నమస్కరిస్తున్న జస్టిస్ నాగార్జునరెడ్డి

విశాఖ లీగల్: ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి నగరంలోని ఈస్ట్‌పాయింట్ కాలనీలోని షిర్డీ ఆలయాన్ని ఆదివారం సందర్శించారు. ఆలయ అర్చకులు న్యాయమూర్తికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయంలోని గోశాలలో గోపూజ చేశారు. న్యాయాధీశుని వెంట విశాఖ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు, ఆలయ నిర్వాహకులు ఉన్నారు.

అనకాపల్లిలో కోర్టు ప్రారంభం

అనకాపల్లి టౌన్: అనకాపల్లిలోని న్యాయస్థానాల సముదాయంలో మూడో అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టు, పదమూడో అడిషినల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టును ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ఆదివారం ప్రారంభించారు. న్యాయవాదుల చాంబర్‌ను జిల్లా జడ్జి పి.వి. జ్యోతిర్మయి ప్రారంభించారు. అంతకు ముందు పోలీసులు అందించిన గౌరవ వందనాన్ని న్యాయమూర్తి నాగార్జునరెడ్డి స్వీకరించారు. పట్టణంలో బార్ అసోసియేషన్ సభ్యులు నాగార్జునరెడ్డికి శ్రీరాములు చిత్రపటాన్ని బహూకరించారు. నూతనంగా ప్రారంభించిన కోర్టులో ఐదు కేసులను వాదించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు పాల్గొన్నారు. జడ్జి నూకాంబికను దర్శించుకున్నారు.

ప్రక్షాళనకు రంగం సిద్ధం..!



- పట్టణ ప్రణాళిక విభాగంలో భారీ మార్పులు
- అన్ని జోన్ల పరిధిలో ఏసీపీల బదిలీలు
- త్వరలోనే మిగతా సిబ్బంది

అక్రమాలకు నిలయంగా మారిపోయిన టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు మహా విశాఖ నగర పాలక సంస్థ సిద్ధమవుతోంది. ఇటీవల వచ్చిన ఆరోపణలు, ఏసీబీ తనిఖీల నేపథ్యంలో అన్ని జోన్లలోనూ అధికారులను మార్చాలని జీవీఎంసీ ఉన్నతాధికారులు నిర్ణయించారు. దీనికి సంబంధించి మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడే అవకాశముంది. - విశాఖసిటీ

జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ మార్పులు చేసేందుకు ఫైల్ సిద్ధమైంది. నెల రోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులకు సహాయ సంచాలకులుగా పదోన్నతి కల్పిస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్‌ప్లానింగ్ కార్యాలయం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో వివిధ జోన్లలో ఉన్న వీరికి పదోన్నతి కల్పిస్తూ పక్క జోన్లకు బదిలీ చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం జోన్-1లో ఇన్‌చార్జి ఏసీపీగా అమ్మాజీరావు, జోన్-2లో సహాయ సిటీ ప్లానర్‌గా కె.వెంకటేశ్వరరావు, జోన్-3 ఏసీపీగా అమ్మాజీరావు, జోన్-4 ఏసీపీగా రాజేశ్వరరావు, జోన్-5 ఏసీపీగా నాయుడు, జోన్-6 ఏసీపీగా రామలింగేశ్వరరెడ్డి, అనకాపల్లిలో బి.సత్యనారాయణ, భీమునిపట్నంలో వెంకటేశ్వరరావు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో నాయుడు, అమ్మాజీరావు, కె.వెంకటేశ్వరరావుతో పాటు మరో ఇద్దరు టౌన్‌ప్లానింగ్ అధికారులైన శ్రీదేవి, మధుసూదనరావుకు పదోన్నతులు ఇచ్చారు. ఇకపై వీరు ఆయా జోన్లకు అసిస్టెంట్ డైరెక్టర్ల హోదాలో సేవలందించనున్నారు. ఈ నేపథ్యంలో వీరు పనిచేసే పోస్టులు ఖాళీ అయ్యే అవకాశముంది. వీరి స్థానాలను భర్తీ చేసే నేపథ్యంలో కొంతమంది ఏసీపీలకు పదోన్నతులు కల్పిస్తూ జోన్ల నుంచి బదిలీ చేయనున్నారు. మొదటి విడతగా ఏసీపీల బదిలీలు పూర్తయిన తర్వాత మిగిలిన సిబ్బందిని కూడా బదిలీ చేసేందుకు జీవీఎంసీ రంగం సిద్ధం చేసింది.


రేపు సాయంత్రం ఉత్తర్వులు?

ఇటీవల ఏళ్ల తరబడి ఒకే జోన్‌లో పాతుకుపోయిన చైన్‌మైన్‌ల బదిలీలు చేపట్టిన కమిషనర్ ఇప్పుడు వారిపై స్థాయి అధికారుల బదిలీకి నిర్ణయం తీసుకున్నారు. ఏసీబీ అధికారులు దాడుల తర్వాత టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అక్రమాలపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తుండటంతో.. ఆ విభాగం ఉన్నతాధికారులు ఈ మార్పులు చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన ఫైల్‌ను సిద్ధం చేసి కమిషనర్ పేషీకి అందించారు.

సోమవారం గ్రీవెన్స్ ఉండటం వల్ల మంగళవారం ఈ ఫైల్‌ను కమిషనర్ పరిశీలించి.. ఆమోద ముద్ర వేసే అవకాశముంది. ఈ ప్రక్షాళనతోనైనా జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగంలో కాస్తైనా మార్పులు ఆశిస్తున్నామని సంబంధిత విభాగ ఉన్నతాధికారి వ్యాఖ్యానించారు.

మణిహారానికి తుది మెరుగులద్దేలా..

ముడసర్లోవ పార్కు స్వరూపం



- ముడసర్లోవ పార్క్ అభివృద్ధిపై ప్రత్యేక చర్చలు
- నగరానికి రానున్న సీనియర్ ఆర్కిటెక్ట్ రాజ్ ఎక్స్‌పిడిత్
- వుడా అధికారులతో సమీక్ష నేడు

విశాఖసిటీ: మహావిశాఖ నగరానికి మరో పర్యాటక మణిహారంగా మారనుంది ముడసర్లోవ పార్క్. దీని అభివృద్ధిపై వుడా ప్రత్యేక దృష్టి సారించింది. సిటీ సెంట్రల్ పార్క్ తరహాలో ముడసర్లోవకు అత్యాధునిక హంగులు కల్పించేందుకు వుడా సిద్ధమైంది. 70 ఎకరాల విస్తీర్ణంలో జలాశయం, మరో 80 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పరచుకున్న ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి పార్కుగా అభివృద్ధి చేయనున్నారు. రెండేళ్ల క్రితం నుంచి కాగితాలకే పరిమితమైన ఈ పార్కు అభివృద్ధిపై నేడు ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. గతంలో సీనియర్ ఆర్కిటెక్ట్ రాజ్ ఎక్స్‌పిడిత్ ఇచ్చిన ప్రెజెంటేషన్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండటంతో దాన్నే అభివృద్ధి చేసేందుకు సిద్ధమవుతున్నారు.

పునఃపరిశీలన కోసం..

ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో సీనియర్ ఆర్కిటెక్ట్ రాజ్ ఎక్స్‌పిడిత్, వుడా వీసీ బసంత్‌కుమార్ ఈ నెల 2వ తేదీన అమరావతిలో భేటీ అయ్యారు. ముడసర్లోవ పార్కు అభివృద్ధి, ప్రణాళిక, ఇతర అంశాలపై చర్చించారు. ఆర్కిటెక్ట్ రాజ్ ఇచ్చిన డిజైన్లకు మరికొన్ని మార్పులు చేర్పులు జోడించడంతో పాటు పూర్తిస్థాయి అంచనా వ్యయంతో కూడిన నివేదికను 45 రోజుల్లోగా అందించేందుకు అంగీకారం తెలిపారు. ఇందులో భాగంగా మరోసారి పార్క్ డిజైన్లపై చర్చించేందుకు ఆయన విశాఖ రానున్నారు. ముడసర్లోవ భౌగోళిక స్వరూపాన్ని మరోసారి పరిశీలించి, డిజైన్లలో మార్పులు చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ మేరకు వుడా వీసీ బసంత్‌కుమార్‌తో నేడు సమావేశం కానున్నారు. గతంలో తాను రూపొందించిన డిజైన్లతో పాటు ప్రస్తుతం చేసిన మార్పులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను రాజ్ ఎక్స్‌పిడిత్ ఇవ్వనున్నారు.

వృక్షాలను సంరక్షిస్తూ.. : 80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూభాగంలో దాదాపు 40 శాతం వరకూ పచ్చని భారీ వృక్షాలున్నాయి. వీటిని తొలగించకుండానే రాజ్ ఆకర్షణీయమైన ప్రాజెక్టును గతంలో రూపొందించారు. అడుగు పెట్టింది మొదలుకొని చివరి వరకు ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. అన్నివర్గాల ప్రజలకు అనువైన ఏర్పాట్లు చెయ్యనున్నారు. ముఖ్యంగా చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేలా డిజైన్లు రూపొందించారు. పూర్తిస్థాయి విదేశీ తరహాలో ఈ పార్కు నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 15 కోట్ల రూపాయలతో పార్కు నిర్మాణం చేపట్టాలని అంచనా వేస్తున్నారు. రాజ్ ఎక్స్‌పిడిత్ ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ఏమైనా మార్పులు చెయ్యాలా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకొని అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలని కోరుతామని వీసీ బసంత్‌కుమార్ తెలిపారు.



పార్కులో పచ్చదనం

స్టీల్‌ప్లాంట్‌లో కార్మికునికి గాయాలు

- ప్రమాదంలో నుజ్జయిన చెయ్యి

ఉక్కునగరం(గాజువాక): స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో ఓ కార్మికునికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అతని చెయ్యి నుజ్జు అయింది. వెంటనే ఆస్పత్రికి తరలించారు. వివరాలివి.. స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న వి.సత్యనారాయణ శనివారం రాత్రి షిఫ్ట్‌కు విధులకు హాజరయ్యారు. విధి నిర్వహణలో భాగంగా ఆదివారం వేకువజామున 4.50 గంటల సమయంలో ఓర్ యార్డ్ వద్ద గ్రూపింగ్ పనులు చేస్తున్నారు. ఈ పనిలో అనుకోకుండా ఎడమ చేయి యంత్రం మధ్య నలిగింది. వెంటనే అతని అరచేతి నుంచి మోచేయి వరకు నుజ్జు అయింది. వెంటనే ఆయన్ను చికిత్స నిమిత్తం ఉక్కు జనరల్ ఆస్పత్రికి.. అక్కడి నుంచి నగరంలోని ఆస్పత్రికి తరలించారు. స్టీల్‌ప్లాంట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు

అల్లిపురం (విశాఖ దక్షిణ) : ఫేస్‌బుక్‌లో ఫొటోలు పెట్టి వేధిస్తున్న ఓ వ్యక్తిపై టూటౌన్ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సీఐ రమణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గొల్లలపాలెం, రామ్‌నగర్‌కు చెందిన ఓ యువతి తనకు చిన్నాన్న వరసైన హెచ్‌బీ కాలనీకి చెందిన సిల్లా శేఖర్ అలియాస్ శ్యామ్ అభిషాయ్‌పై ఫిర్యాదిచ్చింది. తనను వ్యాపార పరంగా ఎదుర్కోలేక వేధింపులకు గురి చేస్తున్నాడని, తన పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా తనకు కాబోయే భర్తకు లేనిపోనివి చెబుతూ ఫేస్‌బుక్‌లో ఫొటోలు పెట్టి, అసత్య ప్రచారం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబ సభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

3న వీఆర్‌ఏల చలో విజయవాడ



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

అనకాపల్లి: పలు డిమాండ్ల సాధన కోసం గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ)లు సెప్టెంబర్ 3న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీఆర్‌ఏల సంఘ జిల్లా అధ్యక్షుడు కె.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అనకాపల్లిలో ఆదివారం నిర్వహించిన వీఆర్‌ఏల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌కాలం నుంచి ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా ఉంటూ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ నెలకు రూ.6వేల వేతనంతో సర్కారు వెట్టిచాకిరీ చేయిస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరిల్లి సాంబశివరావు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పరిష్కారం కాని వీఆర్‌ఏల సమస్యలపై ఆగస్ట్ 24వతేదీ నుంచి రిలే నిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. సమావేశంలో అప్పలరాజు, పి.రామకృష్ణ, మళ్ల సత్యనారాయణ, దాకారపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉచిత శిక్షణ

విశాఖసిటీ: వస్త్రరంగంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా రాణించాలనుకునే వారికి రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉచిత శిక్షణనందిస్తామని బీవీకే కళాశాల కరస్పాండెంట్ కందర్ప విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో డీడీయూ కౌశల్ కేంద్రం ఏడాది కాలవ్యవధి గల ఈ సర్టిఫికెట్ కోర్సు అందిస్తుందని పేర్కొన్నారు. యూజీసీ పర్యవేక్షణలో శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన వారు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు బీవీకే కళాశాల ప్రాంగణంలోని కేంద్ర కార్యాలయంలో నేరుగా లేదా 9491906340, 9441256256 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

జిల్లా స్థాయి ఆర్చరీ, రైఫిల్ షూటింగ్ పోటీలు నేడు

పరవాడ(పెందుర్తి): జిల్లా స్థాయి ఆర్చరీ, రైఫిల్ షూటింగ్ పోటీలను ఈ నెల 28న పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, స్పోర్ట్స్ ఇన్‌చార్జి మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఆసక్తి గల విద్యార్థినీ విద్యార్థులు సోమవారం ఉదయం 9 గంటలకు పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు. పాఠశాల ఆర్గనైజింగ్ కార్యదర్శి సతీష్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారని తెలియజేశారు.

నగరంలో నేడు

- ఉదయం 10 గంటలకు కళాభారతి ఆడిటోరియంలో ఏపీ విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమావేశం
- ఉదయం 11.30 గంటలకు నక్కవానిపాలెం గాంధీనగర్ వద్ద వికలాంగుల హక్కుల పోరాట సమితి 11వ ఆవిర్భావ దినోత్సవం
- సాయంత్రం 5.30 గంటలకు జడ్జికోర్టు ఎదురుగా ఉన్న సీఎంఆర్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన దుర్వా గణపతికి దశవిధ హారతులు–కర్పూర హారతి.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	29,720
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,780
వెండి కిలో ధర	40,000

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	362.00
విజయనగరం	366.00
శ్రీకాకుళం	366.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్





వివేకం : కామేశ్వరి : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, లీలా మహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15,సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–2 : (104 ఏరియా) ఫోన్: 2558658, 6.00, 9.00, వీ మ్యాక్స్ సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

వీఐపీ-2 : శ్రీవెంకటేశ్వర : విశాఖ పట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

అర్జున్‌రెడ్డి : మెలోడి: ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, కిన్నెర : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్ ఎ2

ఆనందో బ్రహ్మ : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00, వీ మ్యాక్స్ స్క్రీన్–2, 11.15, 2.30, 6.15, 10.00, శ్రీకన్య విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30,

నేనేరాజు నేనే మంత్రి : జ్యోతి : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, శ్రీరామా : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, ఊర్వశి : కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

జయ జానకి నాయక : శరత్ విశాఖ పట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,2.30, 6.30, 10.00, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్–1(104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40.

లై : వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30,

నక్షత్రం : వీ మ్యాక్స్ స్క్రీన్–1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

గౌతమ్‌నంద : పరమేశ్వరి : కంచర పాలెం 10.30, 1.45, 5.40, 8.45,

తిరుమల సమాచారం



- తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు – ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు – ఖాళీ లేవు
- రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

- సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
- వసంతోత్సవం–ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు
- సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

331084°/275.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

చెంగల్రావుపేటలో భారీ చోరీ

- 12 తులాల బంగారు ఆభరణాలు అపహరణ
- అర కిలో వెండి వస్తువులతో పాటు రూ.30వేల నగదు కూడా..

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): పాతనగరం పరిధి చెంగల్రావుపేటలోని ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. దొంగలు అందినకాడికి దోచుకుపోయారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ ఉమాకాంత్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చెంగల్రావుపేట వేద పాఠశాల వద్ద నివసిస్తున్న సి.ఎస్.ఎస్.లక్ష్మీపతిశర్మ ఇంట్లో శనివారం అర్ధరాత్రి దాటాక దొంగలు పడ్డారు. బీరువాలో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, వెండి దోచుకుపోయారు. రాత్రి ఒంటి గంటన్నర వరకూ మెలకువగానే ఉన్న శర్మ తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో లేచి చూసేసరికి బీరువా తలుపు సగం తెరిచి ఉంది. వెళ్లి చూడగా అందులో ఉండాల్సిన రూ.30వేల నగదు, 12 తులాల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి వస్తువులు కనిపించలేదు. వెంటనే భార్య, కుటుంబ సభ్యులకు విషయం తెలియజేసి, ఒకటో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌లు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు జాగిలాలు వీధిలోకి వచ్చి పరిసరాల్లో తిరిగి సంఘటన స్థలాన్ని చేరుకున్నాయి. క్రైం సీఐ రాజులనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


తెరిచిఉన్న బీరువా

బైకు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

పీఎంపాలెం(భీమిలి): ఇక్కడి వుడా రోడ్డులో బైకు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పీఎం పాలెం పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం జాతీయ రహదారి వైపు నుంచి వుడా రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఓ వ్యక్తి అదే రోడ్డులో నడిచి వస్తున్న కమల, నాగరత్నంలను ఢీకొట్టాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వాహన చోదకుడిని అదుపులోకి తీసుకున్నామని సీఐ కె.లక్ష్మణమూర్తి తెలిపారు.

9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

సీతమ్మధార(విశాఖ ఉత్తర): నగరంలోని లీలామహల్ థియేటర్ సమీపంలో పేకాట ఆడుతున్న 9 మందిని టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. లీలామహల్ థియేటర్ సమీపంలోని డాన్స్ జోన్ డాన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నట్టు సమాచారంతో టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడులు చేశారు. 9 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.53,750 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రెండో పట్టణ పోలీసులకు అప్పగించారు. ఏసీపీ చిట్టిబాబు నేతృత్వంలో ఎస్‌ఐలు సతీష్, మూర్తి, సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు!

మర్రిపాలెం(విశాఖ ఉత్తర): మర్రిపాలెంలో కత్తులతో దాడి చేసి ఒకరిని హత్య చేసిన నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే ప్రాథమిక వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఎయిర్‌పోర్ట్ పోలీసులు కొందరు యువకులను విచారించారు. కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవనంలో గోప్యంగా విచారిస్తున్నారు. సీపీ యోగానంద్ ఆదేశాల మేరకు పోలీసులు కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలో దిగారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. మద్యం షాపు వద్ద తొలుత కత్తితో బెదిరించిన వ్యక్తులను ఇప్పటికే పోలీసులు గుర్తించినట్టు సమాచారం. మళ్లీ రెండో సారి గ్యాంగ్‌గా వచ్చి మారణాయుధాలతో డ్రైవర్ కోశెట్టి రాజును కొట్టి, పొడిచి చంపిన వారిని గుర్తించే పనిలో పడ్డారు.

ఇదిలా ఉండగా డ్రైవర్ రాజు హత్య మరో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. తొలుత మద్యం షాపు వద్ద కత్తితో బెదిరించిన వినయ్ తదితరులను నగేష్ కొందరితో కలిసి అడ్డుపడ్డాడు. కొట్లాటకు దిగగా భయంతో అక్కడి నుంచి పరారయ్యారు. వినయ్ మళ్లీ రెండో సారి అదే మద్యం షాపు వద్దకు అతని స్నేహితులతో కలిసి ఘర్షణకు దిగాడు. నగేష్‌ను కత్తితో స్వల్పంగా గాయపరిచారు. దీంతో నగేష్ ప్రాణ భయంతో పరుగులు తీశాడు. అదే సమయంలో డ్రైవర్ రాజు పాన్ షాపు వద్దకు వచ్చాడు. ఈయన శరీర ఆకారం నగేష్ వలే ఉండడంతో మద్యం మత్తులో రాజును మారణాయుధాలతో దాడి చేసి, హత్య చేశారని పోలీసుల దర్యాప్తులో తేలింది. తొలుత గొడవకు రాజుకు ఎటువంటి సంబంధం లేదని సమాచారం. నగేష్‌తో గొడవపడిన వారు పొరపాటున రాజును నగేష్‌గా భావించి హత్య చేసినట్టు తెలిసింది. పోలీసులు గాయపడిన నగేష్ నుంచి వాంగ్మూలం రికార్డు చేశారు. ఇప్పటికే కేసును ఓ కొలిక్కి తీసుకువచ్చారు. హత్య కేసుతో సంబంధం ఉన్నవారిని అరెస్ట్ చేసి మీడియా ముందుకు తీసుకువచ్చేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

అచ్యుతాపురం (యలమంచిలి): భార్య కాపురానికి రాలేదనే మనస్థాపంతో ఓ వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అచ్యుతాపురం మండలం దోసూరులో ఈ సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే..దోసూరుకి చెందిన తమరాన శ్రీనివాసరావు(35) స్థానిక హైస్కూల్ భవనంపై ఆదివారం శవమై కనిపించాడు. శ్రీనివాసరావు కారుడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మద్యం అలవాటు ఉంది. భార్య వరలక్ష్మి నచ్చచెప్పినా ఆయనలో మార్పు రాలేదు. విసుగుచెందిన ఆమె రెండు నెలల క్రితం తునికి సమీపంలో ఉన్న పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచీ శ్రీనివాసరావు అత్తవారింటికి వెళ్లి బతిమలాడుతూ ఉన్నాడు. కానీ వరలక్ష్మి మనసు కరగలేదు. శనివారం కూడా అత్తవారింటికి వెళ్లి రమ్మని వరలక్ష్మిని కోరాడు. ఆమె నిరాకరించడంతో మనస్తాపానికి గురై పాఠశాల మేడపైకి వెళ్లి పురుగుమందు తాగి ఆత్మచేసుకున్నాడు. ఎస్ఐ దీనబంధు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

అక్కిరెడ్డిపాలెం(గాజువాక): వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆదివారం పలువురు గాయపడ్డారు. అందులో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గాజువాక పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గాజువాక నుంచి షీలానగర్ వైపు వస్తున్న ట్రక్ ఆటోనగర్ సిగ్నల్ పాయింట్ వద్ద పక్క నుంచి వెళుతున్న ద్విచక్ర వాహనచోదకుడిని ఢీకొట్టింది. దీంతో ఆయన లారీ చక్రాల కిందకు వెళ్లిపోయాడు. ఆయన హెల్మెట్ ధరించడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. తలకు, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. బైక్‌ను ఢీకొట్టిన ట్రక్ ఆగకుండా వెళ్లిపోయి బీహెచ్‌పీవీ సిగ్నల్ పాయింట్ వద్ద కారును ఢీకొట్టింది. కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. ట్రక్ డ్రైవర్‌ను, క్లీనర్‌ను అదుపులోకి తీసుకుని వాహనాన్ని స్టేషన్‌కు తరలించామని పోలీసులు తెలిపారు. గాయాలు పాలైన వాహనచోదకుడి వివరాలు తెలియరాలేదు.


నాతయ్యపాలెం వద్ద ట్రాలీని ఢీకొనడంతో పగిలిన బస్సు అద్దాలు


ఆటోనగర్ వద్ద ట్రక్, ద్విచక్ర వాహనం ఢీకొన్న దృశ్యం

నాతయ్యపాలెం వద్ద..

గాజువాక నుంచి షీలానగర్ వైపు వెళ్తున్న ట్రాలీ నాతయ్యపాలెం బస్టాప్ వద్ద సడన్ బ్రేక్ వేయడంతో వెనక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. బస్సులో పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన వాహనాలను గాజువాక స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు.

మేడ పైనుంచి పడి ఒకరి మృతి

అల్లిపురం(విశాఖ దక్షిణ): మద్యం మత్తులో మేడ పైనుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ వెంకటనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రోనిగర్ పాత ప్రేమ హాస్పటల్ సమీపంలో వబ్బిన రవీంద్రకుమార్(35), భార్య సుభాషిణి, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నాడు. ఈయన కేబుల్ నెట్‌వర్క్‌లో లైన్‌మన్‌గా పనిచేస్తున్నారు. శనివారం రాత్రి రవీంద్రకుమార్ మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దీంతో భార్యాభర్తల మధ్య చిన్నపాటి వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో సుభాషిణి కోపంతో దగ్గరలో ఉన్న తన సోదరి ఇంటికి పిల్లలను తీసుకుని వెళ్లిపోయింది. కొద్ది సేపటి తరువాత రవీంద్రకుమార్ మేడ పైనుంచి పడిపోయినట్టు సుభాషిణికి ఆమె సోదరుడి నుంచి ఫోను వచ్చింది. దీంతో ఆమె సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా రవీంద్రకుమార్ కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. తక్షణమే ఆయనను అమూల్య హాస్పటల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. అప్పటికే ఆయన చనిపోయినట్టు అక్కడి వైద్యులు నిర్ధారించారు. సుభాషిణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించి విచారణ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

కేజీహెచ్‌లో గుర్తు తెలియని మృతదేహం

పాతపోస్టాఫీసు(విశాఖ దక్షిణ): అనారోగ్యంతో ఓ వృద్ధుడు కేజీహెచ్ క్యాజువాల్టీ బయట మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 5.4 అడుగుల ఎత్తు, చామనఛాయ రంగు, గోధుమ రంగు లుంగీ ధరించి ఉన్న 70 ఏళ్ల వృద్ధుడు ఈ నెల 7న మరణించాడు. మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతదేహాన్ని గుర్తించిన వారు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఫోన్ నంబర్లు 94407 96019, 83310 41620, 99498 88254లలో సంప్రదించాలని కోరారు.


గుర్తు తెలియని మృతదేహం

బీచ్‌లో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం

సాగర్‌నగర్(విశాఖ తూర్పు): రామానాయుడు స్టూడియో ఎదురుగా ఉన్న బీచ్‌లో గుర్తుతెలియని 65 ఏళ్ల మహిళ మృతదేహం పి.ఎం.పాలెం పోలీసులు గుర్తించారు. వివరాలిలా ఉన్నాయి. ఇసుక తెన్నెలపై ఎరుపు రంగులో ఓ వృద్ధురాలు పడి ఉంది. ముక్కు పుడక, రెండు చేతలకు నిండుగా గాజులున్నట్టు పేర్కొన్నారు. పోస్టమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలిస్తున్నామని, బంధువులు ఎవరైనా ఉంటే కేజీహెచ్‌కు వచ్చి గుర్తించుకోవచ్చని పీఎం పాలెం పోలీస్ స్టేషన్ క్రైమ్ సీఐ లక్ష్మణమూర్తి తెలిపారు.


గుర్తు తెలియని మహిళ మృతదేహం

జోరువానలో.. గణనాథుల నిమజ్జనం





జోరు వానలో గణనాథుల విగ్రహాల నిమజ్జన ప్రక్రియ ఆదివారం ఘనంగా జరిగింది. పెదజాలారిపేట ఆర్టీసీ డిపో వెనుక, కోస్టల్ బ్యాటరీ వద్ద నిమజ్జనానికి అనుమతి ఇవ్వడంతో.. నగర నలుమూలల నుంచి గణేశుడి విగ్రహాలను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఊరేగింపుగా ఇక్కడకు తీసుకువచ్చారు. దీంతో ఆ ప్రాంతమంతా వాహనాలు బారులుదీరాయి. వరస క్రమంలో విగ్రహాలను పోలీసుల సమక్షంలో ఈతగాళ్లకు అప్పగించారు. ఈతగాళ్లు వాటిని సముద్రంలో నిమజ్జనం చేశారు. పెద్ద విగ్రహాలను క్రేన్ల ద్వారా నిమజ్జనం కొనసాగించారు. భక్తులు తీరం వద్ద కు రాకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. తొక్కిసలాటకు తావులేకుండా క్రమపద్ధతిలో విగ్రహాలను నిమజ్జనం చేశారు.

\- పెదవాల్తేరు











నంద్యాలపై పందాల జోరు



- అందరిలోనూ సర్వత్రా ఆసక్తి
- విశాఖలో జోరుగా బెట్టింగ్‌లు
- చేతులు మారుతున్న రూ.కోట్లు

సాక్షి విశాఖపట్నం: నంద్యాల ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకుంది. సార్వత్రిక ఎన్నికలు జరిగి మూడున్నరేళ్ల తర్వాత అనివార్య స్థితిలో జరిగిన ఉప ఎన్నిక కావడంతో ఈ ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాయలసీమతో పాటు ఉత్తరాంధ్రలోనూ ఫలితాలపై జోరుగా బెట్టింగ్‌లు జరుగుతున్నాయి. గోదావరి జిల్లాల తర్వాత అత్యధికంగా బెట్టింగ్‌లు జరిగే పోర్టుసిటీలో రూ.కోట్లు చేతులు మారుతున్నాయి. ఏ నలుగురిని కదిపినా ఈ ఫలితాలపైనే చర్చ సాగుతోంది.

నంద్యాలలో వైఎస్సార్‌సీపీ తరపున శిల్పా మోహన్‌రెడ్డి, టీడీపీ నుంచి భూమా బ్రహ్మానందరెడ్డి తలపడుతున్నప్పటికీ.. ఈ ఎన్నికలను ఇరు పార్టీల అధినేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలు ఒక పక్క గుబులు రేపుతున్నప్పటికీ.. విజయం తమదంటే తమదంటూ వైఎస్సార్ సీపీ, టీడీపీ శ్రేణులు పందాలు కాస్తున్నారు. బెట్టింగ్ రాయుళ్లు తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఇప్పటి వరకు క్రికెట్ బెట్టింగ్‌లకు మాత్రమే పరిమితమైన వారు సైతం ఉప ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్ కడుతున్నారు. ఇప్పటికే గోదావరి జిల్లాల నుంచి వచ్చిన బెట్టింగ్ రాయుళ్లు నగరంలోని పలు హోటళ్లలో మకాం వేసినట్టు సమాచారం. వీరు స్థానిక యువతతో బెట్టింగ్ కాయిస్తున్నట్టు తెలుస్తోంది. కొంత మంది గెలుపోటములపై, మరికొంత మంది మెజార్టీ ఎంత వస్తుందనే దానిపై పందాలు కడుతున్నారు. కనీసం రూ.5 వేల నుంచి రూ.కోట్ల వరకు జిల్లాలో పందాలు జరుగుతున్నట్టు నిఘావర్గాలు ప్రభుత్వానికి సమాచారం అందించాయి.

ఉద్యోగవర్గాల్లో ఆసక్తి

నంద్యాల ఫలితాలపై ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మూడేళ్లుగా సర్కారు వేధింపులకు గురవుతున్న ఉద్యోగవర్గాలు తమ భవిష్యత్‌ను నంద్యాల ఎన్నికల ఫలితాలు ప్రభావితం చేస్తాయని భావిస్తున్నారు. ఏ పార్టీ నెగ్గుతుంది, ఎంత మెజార్టీ వస్తుంది అంటూ ఉద్యోగసంఘాల నాయకులు ఇరుపార్టీ నేతల వద్ద ఆరా తీస్తున్నారు. ఒక వేళ నంద్యాలలో టీడీపీ గెలుపొందితే తమపై వేధింపులు మరింత ఎక్కువ అవుతాయని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జన చైతన్యమే లక్ష్యంగా సురాజ్యయాత్ర



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లోక్‌సత్తా పార్టీ నాయకులు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ):

జన చైతన్యమే లక్ష్యంగా లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ సురాజ్యయాత్ర చేపడుతున్నారని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహనరావు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం 'లోక్‌సత్తా 20 ఏళ్ల ప్రస్థానం.. వంద నిజాలు.. విజయాలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'వినడానికి వస్తున్నాం–చెప్పడానికి రండంటూ' సెప్టెంబర్ 15 నుంచి సురాజ్యయాత్ర ప్రారంభం కానుందని చెప్పారు. తొలి విడతగా ఉత్తరాంధ్ర, తూర్పుగోదావరి జిల్లాల పరిధిలో .. ఒక్కో జిల్లాలో నాలుగైదు రోజుల పాటు జేపీ పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకోనున్నారన్నారు. ఒక్కో అంశంపై ఒక్కో రోజు క్షేత్రస్థాయి పర్యటన జరిపి, ప్రజల్లో ఆయా అంశాలపై అవగాహన కల్పించి పరిష్కారాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు భాస్కరరావు, శిరమణి నరేష్, నాయుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.

శాస్త్రవేత్త మనోహర్‌కు బంగారు పతకం

- పెట్రోల్ స్థానంలో ఇథైల్ ఆల్కహాల్ వాడకం
- 90వ ఏట పరిశోధన పత్రాల సమర్పణ



బంగారు పతకంతో మనోహర్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): అంతర్జాతీయ ఖ్యాతి పొందిన చెరకు పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ పీజే మనోహర్‌కు ప్రతిష్టాత్మకమైన 'ద నోయెల్ డెర్ గోల్డ్ మెడల్' వరించింది. వాహన ఇంధనంగా పెట్రోల్ స్థానంలో ఇథైల్ ఆల్కహాల్ వాడకంలో బ్రెజిల్ విజయం అనే అంశంపై ద సుగర్ టెక్నాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఆయన పరిశోధన పత్రాలు సమర్పించారు. అందుకు గానూ ఆయనకు ఈ అరుదైన గౌరవం లభించింది. ఆయన చెరకు ఉత్పత్తులపై అధ్యయనం, పరిశోధనల నిమిత్తం 66 దేశాలు పర్యటించి విశేషమైన పరిజ్ఞానం సంపాదించారు. ప్రపంచ పర్యటనలో తన అనుభవాలకు అక్షర రూపమిస్తూ.. 10 పరిశోధనాత్మక గ్రంథాలు ప్రచురించారు. 90 ఏళ్ల వయసులో కూడా ఆయన పీజే ఇంటర్నేషనల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉంటూ తన అనుభవ జ్ఞానం భావితరాలకు ఉపయోగపడాలనే సదాశయంతో నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన కృషిని నగరంలోని ప్రముఖులు కొనియాడారు.

సీఎంఏ ఇంటర్ ఆలిండియా ర్యాంకర్లకు సత్కారం



ర్యాంకర్‌ను సత్కరిస్తున్న మాస్టర్ మైండ్స్ వైజాగ్ బ్రాంచ్ అడ్మిన్, అకడమిక్ ప్రిన్సిపాల్

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఇటీవల విడుదల చేసిన సీఎంఏ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు పి.పావని ఆలిండియా 35వ ర్యాంకు, సి.సత్యశంకర్ ఆలిండియా 50వ ర్యాంకు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను బ్రాంచ్ అడ్మిన్ ప్రిన్సిపాల్ సీహెచ్ అంజిరెడ్డి, బ్రాంచ్ అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడ్మిన్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు కామర్స్ కోర్సుల్లో అఖిల భారత స్థాయిలో ర్యాంకులు సాధించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యా విధానం, అధ్యాపకులు పాటిస్తున్న నిత్యనూతన బోధన పద్ధతుల వల్లే సీఏ, సీఎంఏ వంటి జాతీయస్థాయి కోర్సుల్లో తమ విద్యార్థులు ర్యాంకులు సాధిస్తున్నారని వివరించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఆనందపురం విద్యార్థిని



ఆనందపురం(భీమిలి): స్థానిక కేజీబీవీకి చెందిన బి.ధనలక్ష్మి జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ంది. ప్రస్తుతం ఆమె 9వ తరగతి చదువుతోంది. ధనలక్ష్మిని ప్రత్యేకాధికారి జ్యోతి, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

'కస్తూర్బా విద్యార్థుల సమస్యలు పట్టవా?'

డుంబ్రిగుడ: స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఎస్‌ఎఫ్‌ఐ అరకు డివిజన్ కార్యదర్శి రామన్న అన్నారు. ఆదివారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ప్రహరీ లేక బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పాఠశాలలు ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు నోట్ పుస్తకాలు, 6వ తరగతి విద్యార్థులకు యూనిఫారం అందించలేదన్నారు. రెండేళ్ల నుంచి కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడంలేదని, వసతి గదుల్లో కేవలం ఒక గదికి మాత్రమే ఫ్యాన్ ఉందని, ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పరిఢవిల్లనున్న పచ్చదనం



- 6 లక్షల మొక్కలు పంపిణీకి సిద్ధం
- డీఆర్వో రవివర్మ
- పరదేశిపాలెం వన సంరక్షణ సమితితో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో

మధురవాడ: హుద్‌హుద్ తుపాను సృష్టించిన బీభత్సం తర్వాత నగర వాసుల్లో పచ్చదనం ఆవశ్యకత తెలిసింది. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగింది. ప్రతి ఒక్కరికీ వృక్షాల ప్రాముఖ్యత మరింత తెలిసింది. దీంతో ప్రభుత్వమే కాదు ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు కూడా పచ్చదనం పెంచాలని, పర్యావరణాన్ని పరిరక్షణకు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, చర్యలు చేపట్టారు. ఆంధ్ర ప్రదేశ్ డిజాస్టర్ రికవరీప్రాజెక్టు (ఏపీడీఆర్‌పీ) కింద పచ్చదనాన్ని ప్రోత్సహించేందుకు అటవీ శాఖ చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా భీమిలి, ఆనందపురం, పద్మనాభం, విశాఖరూరల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 6 లక్షల వివిధ రకాలు మొక్కలు ఉచితంగా పంపిణీకి సిద్ధం చేసింది.

అందుబాటులో ఉన్న మొక్కలు

పరదేశిపాలెం, ఎండాడ, కాపులుప్పాడ, ఆనందపురం, పద్మనాభం తదితర ప్రాంతాల్లో మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కాగు, బొగడ, దేవ కాంచన, లెగస్ట్రీమియా, తంగేడు(క్రోసిర), ఫెల్టోఫాం(పచ్చతురాయి), గంగరావి, రోజ్‌వుడ్, ఇరిడి, నెమలి నార, మద్ది, సరుగుడు, నీలగిరి, కొబ్బరి, మహాగని, సంపెంగ, కదంబ వంటి రకాల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి.

ఏఏ సైజుల్లో:

పద్మనాభం, ఆనందపురం, భీమిలి, చినగదిలి మండలాల్లో 4/7, 5/9 8/12, 12/18 సైజుల్లో 6 లక్షల వరకు ఉన్నాయి.

మొక్కలు ఎలా పొందాలి

అటవీ శాఖ ద్వారా పెంచిన ఈ మొక్కలు ప్రైవేటు సంస్థలకు తప్పా మిగిలిన వారు అందరూ ఉచితంగా పొంద వచ్చు. రైతులు, వ్యక్తులు, ప్రభుత్వ సంస్థలు ఎవ్వరైనా కావల్సినన్ని మొక్కలు ఉచితంగా పొంద వచ్చు. అయితే దీనికి చేయాల్సిందల్లా మొక్కలు కావాల్సి వ్యక్తి ఇంటి తోట, ఇంటి పరిసరాల్లో నాటడం కోసం తన ఆధార్ కార్డు కచ్చితంగా చూపించాలి.

పంపిణీకి సిద్ధం చేసిన కాగు, దేవకాంచన, గంగరావి, ఫిల్టోఫాం, రోజ్‌వుడ్

రైతులు ఎక్కువ మొత్తంలో కావాలి అనుకున్నవారు మాత్రం తమ ఆధార్ కార్డుతో పాటు తాను ఏ భూమిలో వేస్తున్నది.. సంబంధిత భూమి సర్వే నెంబరు చెప్పాల్సి ఉంటుంది.

ప్రభుత్వ సంస్థలు అయితే

ప్రభుత్వ సంస్థలు అయితే తమ లెటర్ హెడ్‌మీద దరఖాస్తు రాసి ఇవ్వాల్సి ఉంటుంది. వాటిని అటవీ శాఖ అధికారులు జియోట్యాగింగ్ కూడా చేస్తారు.

ప్రైవేటు సంస్థలకు నామమాత్రపు రుసుం



పరదేశిపాలెం వన సంరక్షణ సమితిలో ప్రస్తుతం లక్ష మొక్కలు ఉన్నాయి. ముందు వచ్చిన వారికి ప్రాధాన్యం ప్రకారం పంపిణీ చేస్తాం. ఉచితంగా ఇస్తాం. ప్రైవేటు సంస్థలకు మాత్రం 8/12 మొక్కలకు రురూ.25, 11/18కి రూ.60 చెల్లించాల్సి ఉంటుంది.

– రవివర్మ, డీఆర్వో





పంపిణీకి సిద్ధంగా ఉన్న మొక్కలు

వసతి గృహంలో అధికారుల పల్లెనిద్ర



పద్మనాభం బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో నిద్రించిన డీఎంహెచ్‌వో రమేష్

పద్మనాభం: పల్లె నిద్రలో భాగంగా పద్మనాభం బీసీ బాలుర వసతి గృహంలో డీఎంఅండ్‌హెచ్‌వో ఆర్.రమేష్ శనివారం రాత్రి విద్యార్థులతో పాటు నేలపై నిద్రించారు. ఆదివారం ఉదయం విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండడానికి పలు సూచనలు చేశారు. డీఎంహెచ్‌వో పాటు ఎంపీహెచ్ ఈవో నూకరాజు, వార్డెన్ ధనరాజ్ నిద్రించారు.


నేటి నుంచి అనిట్స్‌లో వర్కుషాపు

తగరపువలస: సంగివలస అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి ఐదు రోజుల పాటు 'సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్' అనే అంశంపై వర్కుషాపు జరగనుంది. ఐటీ విభాగం నిర్వహిస్తున్న ఈ వర్కుషాపు ప్రారంభోత్సవానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఎస్ అవధాని ముఖ్యఅతిథిగా రానున్నట్టు ప్రిన్సిపాల్ టీవీ హనుమంతరావు తెలిపారు.

యువతి అదృశ్యం

ఆనందపురం: మండలంలోని గండిగుండానికి చెందిన గవర కుమారి(18) అదృశ్యం అయింది. తండ్రి సాధూరావు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. వారు తెలిపిన వివరాలు ఇంటర్ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్న కుమారి తండ్రి కిరాణా షాపులో సహాయ పడుతుండేది. ఈ క్రమంలో ఈ నెల 23న బమటకు వెళతానని చెప్పి వెళ్లిన కుమారి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో పరిసర ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి ఆటా అవార్డు



బాబూరావు

తగరపువలస: విశ్రాంత ఉపాధ్యాయుడు మేరుగు బాబూరావుకు అవార్డు టీచర్స్ అసోసియేషన్(ఆటా) అవార్డు లభించింది. ఉపాధ్యాయ వృత్తిలో విశేషకృషి నందుకు గాను ఈ సంస్థ అవార్డును ప్రకటించినట్టు ఆయన తెలిపారు. అక్టోబర్ 8న భద్రాచలంలో ఈ అవార్డును తనకు ప్రదానం చేస్తారని తెలిపారు.

హక్కుల పరిరక్షణకు కృషి



అనీల్ కుమార్

మధురవాడ: ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉత్తరాంధ్ర జిల్లాల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మధురవాడ ఐదో వార్డుకు చెందిన బండారు అనీల్‌కుమార్ నియమితులయ్యారు. ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు బీపీ శుక్లా నుంచిఆదివారం నియామక పత్రం అందింది. తనకు ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పిళ్లా చిన్నారావు తదితరులకు అనీల్‌కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించి బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వర్తించి మానవహక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని అనీల్ కుమార్ చెప్పారు.

ముగ్గురికి గాయాలు

పద్మనాభం: మండలంలోని కృష్ణాపురంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. కృష్ణాపురం నుంచి వస్తున్న మోటార్ బైక్ పద్మనాభం నుంచి వెళుతున్న మోటార్ బైక్ కాలనీ వద్ద ఢీకొన్నాయి. ఈ సంఘటనలో మొకర సంతోష్, మువ్వ అశోక్, మువ్వు సతీష్‌లకు గాయాలయ్యాయి. ఆ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు విషయమై పోలీసులను వివరణ కోరగా ఆస్పత్రి నుంచి ఇంకా సమాచారం రాలేదని తెలిపారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

- సీపీఎఫ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం
- 29న విశాఖ కలెక్టరేట్ ఎదుట నిరసన

పద్మనాభం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు సన్యాసిరావు డిమాండ్ చేశారు. పద్మనాభం జిల్లా పరిషత్ బంగ్లా వద్ద ఆదివారం ఎస్టీయూ పద్మనాభం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎఫ్‌కు వ్యతిరేకంగా చేస్తున్న ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఎస్టీయూ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.శామ్యూల్ మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఈ నెల 29వ తేదీన విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న నిరసన దీక్షను జయప్రదం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.పైడి రాజు మాట్లాడుతూ ఎస్టీయూ కార్యకర్తలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య నందిస్తూ నిబద్ధత కలిగి ఉండాలన్నారు.

అనంతరం పద్మనాభం మండల ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎస్టీయూ కార్యవర్గం

నూతన కార్యవర్గం

అధ్యక్షుడిగా పొట్నూరు లక్ష్మణరావు, గౌరవ అధ్యక్షుడిగా కాళ్ల హక్కులు, ఉపాధ్యక్షులుగా వాడపల్లి సీతారాం, ఎం.కరుణకుమార్, ప్రధాన కార్యదర్శిగా తాలాడ రామస్వామి, కోశాధికారిగా ఎ.బంగారాావు, జిల్లా కౌన్సిలర్లుగా రెడ్డిపల్లి జగదీష్‌బాబు, విజినిగిరి శంకరరావు, కర్రోతు కృష్ణ, వి.చిరంజీవితో పాటు 12 మందిని ఎన్నుకున్నారు. మహిళా కన్వీనర్‌గా బి.సూర్యకుమారి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఆర్.రమేష్‌ను ఎన్నికయ్యారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన





కూచిపూడి నృత్య ప్రదర్శనలో చిన్నారులు

పీఎంపాలెం: వారాంతపు వినోద కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం శిల్పారామంలో ప్రదర్శించిన కూచి పూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. అరుణా డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో చిన్నారులు మేదిక, దాక్షాయణీ, శ్రీనిధి, సహజ లు చేసిన నృత్యాభినయం ప్రేక్షకుల మన్ననలు అందుకుంది. వేణుమాధవి,మణి, హైమ బృందం ఉత్సాహంగా కోలాటం ప్రదర్శించారు. మానస, అనన్య, శ్రీవిద్య, రితిక ,భావన , వైష్ణవి,గీతిక చిన్నారులు తమ నృత్యాభినయంతో కార్యక్రమాన్ని రంజింప జేశారు.

Education

■ **ITI** అడ్మిషన్లు జరుగుచున్నవి, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ శ్రీ స్వాతి వాసంతి ITI MVP Colony. Cont : 94915 86329, 94412 16268 [V- 680254]

Services

BUSINESS OFFER



■ **KHR గోల్డ్ (రిజిస్టర్డ్) :-** మీ గోల్డ్ బ్యాంకులో లేదా ప్రైవేటు సంస్థలో తనఖాలో ఉన్నచో, మా డబ్బుతో విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును. సంప్ర :- 70361 71223/ 0891-6444644 [V- 5608]

■ **లోకేష్ గోల్డ్ లోన్స్ :-** బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 75055 56666 [V- 1459]

■ బంగారం బ్యాంకులో, ప్రైవేట్ సంస్థలో తాకట్టులో ఉన్నటువంటి బంగారాన్ని విడిపించి అధిక రేటుకు కొనబడును. స్పాట్ క్యాష్, నో చార్జీస్ సంప్రదించండి : 87906 24566. [P-856318]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

WEIGHT LOSS



■ 5వారాలలో డైట్ లేకుండా **8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14277]



ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు Loans. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్ ఇవ్వబడును

90529 68988

T.V. REPAIR



■ **80085 66874, VS** ఎలక్ట్రానిక్స్: మీ TV రిపేరా? అదే రోజు మీ ఇంటి వద్దనే Ex.Engg చే అన్ని కంపెనీల TV, LCD, LED, వాషింగ్ మిషన్స్, A/c గం॥లో స్పాట్ రిపేరు. (25సం॥ల సంస్థ) చార్జ్ 40/- 5సం॥లు వారంటీ. [V- 680302]

COMPUTER SERVICES



■ కేవలం 2 గంటల్లో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద 2nd Hand Laptop & Computer అమ్మబడును / కొనబడును. PH: 98663 21992. [V- 2605]

PEST CONTROL



■ **Hari Pest Control** చెదలు, బొద్దింకలు, చీమలు, ఎలుకలు, బల్లులు, కందిరీగలు, అపార్ట్‌మెంట్స్, హోటల్స్, రెస్టారెంట్స్‌కి సర్వీసు ఇవ్వబడును. PH: 90100 01239, 90002 53382. [V- 3507]

Real Estate

PLOT FOR SALE



■ **VUDA PLOTS** సిటీకి చేరువలో చక్కటి డెవలప్‌మెంట్స్‌తో LP నెం. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 83414 12727, 77939 98333 [V- 8333]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99486 43388 [B-432]

LEASE / RENT
20,000 Sft (G+3 Floors) Building. Suitable for Schools / Colleges / Banks / Offices @ GOPALAPATNAM MAIN ROAD, VIZAG
9848366897
9866696999

FLAT FOR SALE



■ **New Car + New Flat = 25 Lakhs** in Home Loan Mela @ Kanithi Road, Gajuwaka 100% Bank Loan contact : 97034 00045 [V-364]

■ **2BHK Flats (1200 Sft each)** construction to start at Jaggu Jn., 100 feet road, Gajuwaka. ✆ 91215 37335 [V- 362]

■ **1375 sq.ft. 2 BHK, North East** Entrance, SF 2i Flat for sale. at 'Anand Castle', Bakkannapalem, Madhurawada, cont : 98481 73075, 98665 22885 [V-687]

TO-LET

■ **A Fully Furnished 2 BHK Flat with** woodwork light/fan fittings. Rent : 10,000 & Additional charges - maintance, water, Electricity. S6 Samrat Enclave opp : Centuri Club, Maharanipeta. Cell : 96771 97896/70322 07470 [V-680251]



Wanted


■ మధురవాడ, ఉప్పాడ, న్యూ కాలనీ, **RTC** కాంప్లెక్స్ వద్దకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సీతమ్మధార వద్ద స్కూల్ బస్ కొరకు డ్రైవర్స్ కావలెను. Con: 83414 00777, 83093 64893 [V- 611568]

■ **Wanted Female Telecallers** Freshers / Exp. in Telecom to promote Idea 4G postpaid. Sal : 8,000/- +. Cont : 87122 63241 [V- 5797]

■ **Medical Transcription Medlines** provides Training cum Immediate Job Placement for a Reputed MTSO. Ph: 81062 24343, 0891-6646606. [V- 356]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



గిరిజన జీవనోపాధి మెరుగుకు రూ.13 కోట్లు మంజూరు



మాట్లాడుతున్న పీవో రవి పట్టన్‌శెట్టి

- 3,068 స్వయం ఉపాధి పథకాల రూపకల్పన
- ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి వెల్లడి

పాడేరు: మన్యంలో అత్యంత వెనుకబడిన నిరుపేద గిరిజన కుటుంబాల జీవనోపాధి కోసం ప్రభుత్వం 2017-18 ఏడాదికి గిరిజన ఉప ప్రణాళిక కింద రూ.13 కోట్లు మంజూరు చేసిందని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి వెల్లడించారు. శనివారం రాత్రి వెలుగు ప్రాజెక్టు అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబాల జీవన ప్రమాణాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.13 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో రూ.50 వేల విలువైన 3,068 యూనిట్లను రూపొందించాలన్నారు. ఈ యూనిట్ల లబ్ధిదారుల ఎంపికలో పీవీటీజీ గిరిజనులకు అధిక ప్రాధాన్యమిస్తామని తెలిపారు. సంప్రదాయ జీవనోపాధికి భిన్నంగా టెంట్‌హౌస్‌లు, మినీ ఆటోలు, డీటీపీ, జెరాక్స్ షాపులు, నిర్మాణ రంగంలో సెంట్రింగ్ మెటీరియల్ యూనిట్లు, మదర్ పౌల్ట్రీ యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మీ సేవ, ఈ సేవ యూనిట్లు నెలకొల్పే లబ్ధిదారులకు పథకం వర్తింపజేయాలని సూచించారు. సెప్టెంబరు 1 నుంచి 30 వరకు చంద్రన్న బీమా పథకం నమోదు కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. 18 నుంచి 70 ఏళ్లలోపు వయస్సు కలిగి, నెలసరి ఆదాయం రూ.15 వేల లోపు ఉన్న అసంఘటిత రంగ కార్మికులు ఈ బీమా పథకానికి అర్హులన్నారు. ఇప్పటికే నమోదైన వారికి బీమా బాండ్లను అందించి, నమోదు కాని వారిని గుర్తించి వారి పేర్లను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీడీ సుబ్బారావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్లు, 11 మండలాల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, వాటర్ గ్రావిటీ టెక్నికల్ కన్సల్టెంట్లు, స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ప్రసాద్ పాల్గొన్నారు.


‘స్నిగ్ధా’కు ఘన సత్కారం



స్నిగ్ధాకు జ్ఞాపికను అందిస్తున్న కాపు సంఘం సభ్యులు

అనకాపల్లి: ఇటీవల చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) పాసైన నడిపల్లి స్నిగ్ధ అనే విద్యార్థినిని తూర్పుకాపు ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనకాపల్లి మండలం, తుమ్మపాల గ్రామంలోని అవతార్ మెహర్‌బాబా ఆలయంలో ఆదివారం ఈ సత్కారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ స్నిగ్ధాను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదే విధంగా నెలకు రెండు సార్లు తుమ్మపాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించాలని సంఘ సభ్యులు నిర్ణయించారు. గ్రామంలో డస్ట్‌బిన్‌ల ఏర్పాటుకు బుదిరెడ్డి దేముడుబాబు రూ.5 వేలు, అనపరెడ్డి అప్పారావు రూ.5 వేలు, బొడ్డపాటి శ్రీనివాసరావు రూ.2 వేల నగదును ప్రకటించారు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!!



- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను



సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

మురళీనగర్, మాధవధార: 90101 33346	గాజువాక : 90594 96122
MVP, అక్కయ్యపాలెం : 90100 55116	సీతమ్మధార, ద్వారకానగర్: 83415 57712
గోపాలపట్నం, పెందుర్తి : 90101 96663	మధురవాడ, మద్దిలపాలెం: 72077 62688
NAD, కంచరపాలెం : 9010810033	

సిటీ నాలుగు లైన్లు రూ. 315/-
అదనపు లైను రూ. 85/-
గమనిక: 5% జి.ఎస్.టి అదనం



పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అపూర్వ కలయిక ప్రగతి వేదిక

కంచరపాలెం పాలిటెక్నిక్ కళాశాల.. ఆదివారం ఉదయం 9 గంటలు.. అప్పటివరకు నిశ్శబ్దంగా ఉన్న ప్రాంతంలో సందడి మొదలైంది. కంపెనీల జనరల్ మేనేజర్లు.. వుడా మాజీ సీఈవో.. స్టీల్‌ప్లాంట్ మేనేజర్.. ఏ వన్ కాంట్రాక్టర్లు.. అధ్యాపకులు, విభాగాధిపతులు.. ఇలా ప్రముఖులంతా తరలి వస్తున్నారు. విషయమేమిటా అని ఆరా తీస్తే తెలిసింది.. వారంతా ఈ కాలేజీ పూర్వ విద్యార్థులేనని. ఆ రోజు పూర్వ విద్యార్థుల సమ్మేళనమని.. కళాశాల వజ్రోత్సవానికి సంకల్పించారని.. ఎంత సంతోషం.. అంతేనా.. అన్ని సౌకర్యాలు ఉన్న కళాశాలగా తీర్చిదిద్దాలని నిర్ణయించారని.. ఉప్పొంగిపోయింది విద్యాలయం. తన నీడన పెరిగిన వారే ఉన్నతికి బాటలు వేస్తానంటే అంతకు మించిన ఆనందం ఉంటుందా మరి..



ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ఫణీంద్రప్రసాద్

- పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం
- 60 బ్యాచ్‌ల విద్యార్థుల తీర్మానం
- వజ్రోత్సవానికి సంకల్పం

మురళీనగర్ (విశాఖ ఉత్తరం): కంచరపాలెం పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశం వజ్రోత్సవానికి సన్నాహక వేదికగా మారింది. సుమారు 200మంది పూర్వ విద్యార్థులు సమ్మేళనానికి హాజరయ్యారు. ఉదయం 10.30 గంటలకు పూర్వ విద్యార్థుల ప్రథమ కలయిక సమావేశం జరిగింది. చదువులమ్మ ఒడిలో ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమావేశానికి హాజరైన వారంతా కళాశాల చుట్టూ కలియదిరిగారు. తాము ఆనందంగా గడిపిన ప్రాంగణంలో సెల్ఫీలు దిగారు. నేటి తరానికి మార్గదర్శనం చేశారు. ప్రిన్సిపాల్ డి.ఫణీంద్రప్రసాద్ మాట్లాడుతూ బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ వంటి కంపెనీలతో పాటు పూర్వ విద్యార్థుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.

రుణం తీర్చుకుంటాం

1956లో నాలుగు గ్రూపులతో ప్రారంభమైన కంచరపాలెం పాలిటెక్నిక్ కళాశాల నేడు, మెటలర్జీ, ఫార్మసీ విభాగాలతో కలిపి 450మంది విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తోంది. అప్పట్లో కళాశాలలో చదివే అవకాశం రావడమే అదృష్టంగా ఉండేది. అంతటి చరిత్ర గల తమ కళాశాల ప్రతిష్ఠను మరింత ఇనుమడించే దిశగా చర్యలు చేపట్టాలని అరవై బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు తీర్మానించారు. త్వరలో వజ్రోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. కాలేజీలో ప్రయోగశాలల అభివృద్ధికి దాతల సహాయం తీసుకోవడం, నాగార్జున, కాకతీయ వసతి గృహాల విద్యార్థులకు మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు, ఓపెన్ ఆడిటోరియం, టాయ్‌లెట్స్, జిమ్, వాహనాల పార్కింగ్‌కు షెడ్ నిర్మించాలని నిర్ణయించారు. సీఎస్ఆర్ ద్వారా వివిధ కంపెనీల సహాయాన్ని కోరాలని తీర్మానించారు. దాతలతో పాటు తాము సహకరిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

చదివిన కళాశాలలోనే అధ్యాపకుడిగా..



నేను1975–78బ్యాచ్ విద్యార్థిని. ఈ ప్రాంగణంలోనే డిప్లమో చేసిన నేను ఈ కాలేజ్‌లోనే మెకానికల్ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా చేసి గతేడాది పదవీ విరమణ చేశాను. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగానికి కో–ఆర్డినేటర్‌గా చేశాను. నా 36 ఏళ్ల సర్వీసులో 35ఏళ్లు ఇక్కడే. నా శిష్యులు ఎంతోమంది ఉన్నత స్థానంలో ఉన్నారు. కాలేజీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌గా ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించానని గర్వంగా చెప్పుకోగలుగుతున్నాను. నా పూర్వ విద్యార్థులతో ఇక్కడ ఏసీ ఆడిటోరియం కట్టించాను. ఇక్కడి ఉద్యోగ జీవితం ఎంతో సంతోషాన్నిచ్చింది.

– కేఎస్ఎస్ ప్రకాశరావు, పాలిటెక్నిక్ పూర్వ విభాగాధిపతి

ఆ నోట్సు ఇప్పటికీ దాచుకున్నా..



1984–88బ్యాచ్ మెటలర్జీ స్టూడెంట్‌ను. అప్పట్లో మా డిపార్టుమెంట్ హెడ్ కృష్ణమూర్తి గారికి మేము ఎంతో రుణపడి ఉన్నాం. ఇద్దరే లెక్చరర్లు ఉండేవారు. ఆయన ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠాలు చెబుతూనే ఉండేవారు. ఆయనే నోట్స్ ఇచ్చేవారు. ఇంజినీరింగ్‌కి ఆ నోట్స్ బాగా ఉపయోగపడింది. ఇప్పటికీ అది దాచుకున్నా. ఇంజినీరింగ్‌లో నేరుగా ప్రవేశం కోసం 105 రోజుల చారిత్రక సమ్మె చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం ఈసెట్ ద్వారా ఇంజినీరింగ్ సెకండియర్‌లో ప్రవేశానికి అనుమతిచ్చింది. నా శ్రీమతి భారతిలక్ష్మి కెమికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్. ఆమె ఇప్పుడు ఓల్డ్ ఐటీఐలో ట్రైనింగ్ ఆఫీసర్.

– ఎం.శరత్, మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు

ఆ ఘనత తల్లిలాంటి కాలేజీదే..



ఈ కాలేజీ మాకు తల్లిలాంటిది. నన్ను స్టీల్‌ప్లాంటు మేనేజర్‌గా చేసిన ఘనత ఈ కాలేజీకే దక్కుతుంది. నేను మొట్టమొదటి శాండ్విచ్ కోర్సు (నేడు మెకానికల్) బ్యాచ్ విద్యార్థిని. మా కాలేజీ తరపున ఏపీ బాల్ బ్యాడ్మింటన్ టీమ్ సభ్యుడిగా జాతీయ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్నా. ఎన్‌సీసీ–బీ సర్టిఫికెట్ పొందిన మొదటి సభ్యుడిని. ఇప్పుడు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా, సీట్‌ల్‌ప్లాంట్ స్పోర్ట్స్ కమిటీ సభ్యుడిగా చేస్తున్నా. హాస్టల్ విద్యార్థులకు బీసీ కార్పొరేషన్ నిధులు ఆగిపోతే ఉద్యమం చేసి సాధించాం. ఆ జ్ఞాపకాలు ఇప్పటికీ మర్చిపోలేం.

– ఎస్.పి. స్వామి, విశాఖ స్టీల్‌ప్లాంట్ మేనేజర్

నెహ్రూ గారిని కలిశాం



ఇక్కడికి రాగానే 59ఏళ్ల జ్ఞాపకాలు దొంతర్లుగా తిరుగుతున్నాయి. మొదట్లో ఈ కాలేజీ నక్కవానిపాలెంలో ఉండేది. 1962లో ఈ భవనాలు నిర్మించారు. ఈ భవనాల్లోకి ప్రవేశించిన మొదటి బ్యాచ్ విద్యార్థిని. అప్పట్లో బాలికలు ఉండేవారు కాదు. నేను లైసెన్సియైట్ సివిల్ ఇంజినీరింగ్ కోర్సు (ప్రస్తుతం డీసీఈ) చేశాను. కాలేజీ నుంచి బయటికి రాగానే రైల్వేలో ఉద్యోగం వచ్చింది. నేను కాలేజీ టూర్ సెక్రటరీగా ఉన్నప్పుడు ఫైనల్ ఇయర్‌లో ఢిల్లీ టూర్ వెళ్లాం. అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ఆయన ఇంటి వద్ద కలిశాం. అప్పట్లో చైనా యుద్ధం జరుగుతోంది. అప్పట్లో ఒకపూట సైనికుల భోజన ఖర్చు కోసం మా వంతుగా వంద రూపాయలు విరాళాలు అందించాం. ప్రస్తుతం నేను అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాను.

– కేఆర్‌కే రావు(76), విశాఖపట్నం


అంతా గురువుగారి దయే



1984–87మెకానికల్ మొట్టమొదటి ప్రవేశపరీక్ష ద్వారా సీట్లు పొందిన బ్యాచ్ మాది. మా గురువుగారు కేఎస్ఎస్ ప్రకాశరావు గారు నేర్పిన విలువలతో కూడిన విద్యయే మా ఉన్నతికి ఉపయోగపడింది. గెయిల్ డీజీఎం కృష్ణారెడ్డి, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ డీజీఎం ఎస్‌వీ ప్రసాద్ మా బ్యాచ్ విద్యార్థులే . మాతోనే కొత్త సిలబస్ ప్రవేశపెట్టారు. మేము నిర్మించిన ఆడిటోరియానికి 1981బ్యాచ్ విద్యార్థి సిహెచ్‌వి రమణమూర్తి ఏసీలు సమకూర్చి ఒక రూపానికి తీర్చుకు వచ్చారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం.

– ఎస్.శ్రీనివాసరావు

పూర్వ విద్యార్థులు సహకరించాలి



మా కాలేజీలో చదివిన విద్యార్థులు ప్రతిష్టాత్మక కంపెనీల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారితో కాంటాక్ట్‌లో ఉంటాం. మా ప్రస్తుత విద్యార్థులకు వారి కంపెనీల ద్వారా టెక్నికల్ ట్రైనింగ్‌కు అవకాశాలు కల్పిస్తాం. దీని వల్ల వీరికి మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ప్లేస్‌మెంట్ సెంటర్‌ను మెరుగుపరిచేందుకు పూర్వ విద్యార్థుల సాయం అవసరం.

– డి.ఫణీంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్

ఆ జ్ఞాపకాలు పదిలం

- 27 ఏళ్ల తర్వాత కలుసుకున్న భీమిలి హైస్కూల్ పూర్వ విద్యార్థులు



మున్సిపల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులు

భీమునిపట్నం: ఒకటా.. రెండా.. 27 వర్షాలు. ఎలా గడిచిపోయాయో తెలియదు. ఉద్యోగం/ వ్యాపారంలో స్థిరపడి, పెళ్లి, పిల్లలు ఇలా.. ఒకదాని తర్వాత ఒకటిగా వచ్చిన బాధ్యతలతో కాలంతో పరుగులు తీస్తూ పయనం సాగుతోంది. అలాంటి తరుణంలో చిన్ననాటి స్నేహితుడు వాసుపల్లి కొండబాబు నుంచి ఫోన్.. 1990–91 సంవత్సరంలో భీమిలి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో టెన్త్ క్లాస్ చదువుకున్న తామంతా పాఠశాలలోనే మళ్లీ కలుద్దామంటూ. ఇంకేముంది.. ఆ బ్యాచ్ విద్యార్థులంతా సై అన్నారు. అనుకున్న ఆ రోజు .. ఆగస్టు 27 రానే వచ్చింది. యాభై మంది విద్యార్థులు మిత్రులను కలుసుకోవాలనే ఆశతో దూరప్రాంతాల నుంచి తరలి వచ్చారు. బ్రెజిల్, ఖరగ్‌పూర్.. ఇలా దూరప్రాంతాల నుంచి వచ్చారు. అంతా కలిసి పేరు మార్చుకున్న తమ పాత స్కూల్ (జీవీఎంసీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల)లో కలిశారు. కలుసుకుని 27 ఏళ్లు దాటిపోయాయేమో ఒకరినొకరు పోల్చుకోవడం కాస్త కష్టమే అయింది. ఇక ఆ తర్వాత ఆ కబుర్లకు అంతే లేదు. పాత రోజుల్లోకి వెళ్లిపోయారు. తమ ఉపాధ్యాయులు జి.పెంటమనాయుడు, పి. అనురాధ, రామారావు, డి.అప్పలనాయుడు, జె. శ్రీరాములనాయుడు తదితర ఉపాధ్యాయులను ఆహ్వానించి సత్కరించారు. మధ్యాహ్నం అందరూ విందు భోజనాలు ఆరగించారు. సాయంత్రం వరకు సరదాగా గడిపారు. వీడ్కోలు భారమే అయినా ప్రతి ఏడాది కలుద్దామనే బాసతో తిరుగు పయనమయ్యారు.

రెక్కలు కట్టుకుని వాలాను



బ్రెజిల్ వెళ్లిపోయాక స్నేహితులను మళ్లీ కలవడమే కుదరలేదు. ఆగస్టు 27న వస్తే అందరం ఒక్కచోటే కలవవచ్చనే సమాచారంతో రెక్కలు కట్టుకుని వాలిపోయాను. ఈ రోజు రాకపోయి ఉంటే ఎంత మిస్ అయ్యేదాన్నో. చాలా హ్యాపీగా తిరిగి వెళ్తున్నా.

– ఎల్. హిమబిందు, బ్రెజిల్

ఈ ఒరవడి కొనసాగిస్తాం



అప్పట్లో అందరి మధ్య ఎంతటి స్నేహం, ఆప్యాయత ఉండేవో ఇన్నేళ్ల తర్వాత కూడా అలాగే ఉండడం సంతోషంగా ఉంది. ఇకపై ఏటా అందరు కలుసుకోవడానికి ఏర్పాట్లు చేస్తాం.

– వాసుపల్లి కొండబాబు, పూర్వ విద్యార్థుల సమ్మేళన కమిటీ అధ్యక్షుడు

మాస్టార్లు

- గొట్టేటి రవి, చక్రవర్తిలకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు
- వచ్చే నెల 5న అవార్డు అందజేయనున్న రాష్ట్రపతి

దైవ సమానుడు, ఎదురుగా సాక్షాత్కరించే పరబ్రహ్మ గురువు. అందుకే తల్లి దండ్రుల తర్వాత స్థానం గురువుకు దక్కింది. పిల్లలు జన్మనిచ్చిన తల్లిదండ్రుల వద్ద కన్నా పాఠశాలలో ఉపాధ్యాయుని వద్దే ఎక్కువ సమయం ఉంటారు. కాబట్టి విద్యార్థులపై ఉపాధ్యాయుని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారు. సమాజంలోని దురాచారాలను రూపుమాపడంలో కూడా గురువులు గురుతర బాధ్యతను నిర్వహిస్తున్నారు. అటువంటి ఉపాధ్యాయులే గొట్టేటి రవి, చక్రవర్తి. ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల మాడుగుల మండలం పెంటయ్యపాలెం యూపీ స్కూల్‌కు బదిలీ అయ్యారు రవి. అనకాపల్లి మండలం మారేడుపూడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చక్రవర్తికి, గొట్టేటి రవికి 2016 సంవత్సరానికి గానూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు) :

తను పనిచేసిన పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ ఐదో తేదీన ఉపాధ్యాయల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులు మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. రాష్ట్రంలో ఆరుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా జిల్లా నుంచి వీరిద్దరు అవార్డు అందుకోనున్నారు. ఈ మేరకు కేంద్ర మానవవనరుల అభివృద్ధిశాఖ నుంచి ఆదివారం ఉత్తర్వులు అందాయి.



నైతిక విద్యను అందిస్తూ...

దేవరాపల్లి మండలం ఎస్.చేనులపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరి అక్కడ బడి మధ్యలో మానేసిన బడిఈడు పిల్లల్ని బడిలోకి చేర్పించి ఆదర్శంగా నిలిచారు. తర్వాత సబ్బవరం మండలం అంతకాపల్లి, పద్మనాభం మండలం గంధవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ టీచర్‌గా, 2009 ఎండాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా అసమాన సేవలు అందించారు. ఇక్కడ 130 మంది విద్యార్థులతో ఉన్న సంఖ్యను 500 మంది వరకూ పెంచగలిగారు.

మరింత బాధ్యతగా..

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు మరింత గురుతర బాధ్యతను పెంచింది. పాఠశాల, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన సేవలు గుర్తింపును తెచ్చాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు, సాటి ఉపాధ్యాయులు సహకారం మరవలేనిది. ఆయా పాఠశాలలో పరిధిలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఆదర్శ, సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత శక్తిని ఇచ్చింది.

- గొట్టేటి రవి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

దాతల సహకారంతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి పరిచి ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. అన్ని వర్గాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల పట్ల ఆకర్షితులుగా చేయడంలో, విద్యార్థుల్లో జాతీయ భావం, దేశభక్తి, పర్యావరణం పట్ల అవగాహన పెరగడానికి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జేవీఎస్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రజలు, యువసేన సేవా యూత్ సహకారం తీసుకొని మౌలిక సదుపాయాలు సమకూర్చారు. అదనపు తరగతులు, ఆర్‌వోప్లాంట్, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు.

విద్యార్థుల్లో కళానైపుణ్యానికి పునాది

సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి విద్యార్థులను కళారంగం వైపు ఆకర్షితులను చేశారు. విద్యార్థులకు కేవలం చదువు, ఆటలే కాకుండా నాటక రంగంవైపు ఆకర్షితులను చేశారు. ఆరు నెలలపాటు రంగస్థల నాటక ప్రముఖులతో విద్యలో ఒక సబ్జెక్టుగా చేసి శిక్షణ ఇప్పించారు. బాలల నాటక రంగంలో ఎండాడ పాఠశాల విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. బంగారు నంది అవార్డులు గెలుచుకున్నారు. రవీంద్రభారతి, కళాభారతి, దక్షిణభారత సైన్స్ నాటకోత్సవాలు, రాష్ట్ర బాలల నాటోత్సవాలు వంటి ప్రదర్శనలో అవార్డులు పొందడానికి కార్యోన్ముఖుడుగా నిలిచారు. రవి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలకు ప్రత్యేక వెబ్‌సైట్

ఎండాడ పాఠశాలను రాష్ట్ర స్థాయిలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించే విధంగా పాఠశాలకు వెబ్‌సైట్‌ను సృష్టించి తమ పాఠశాల విద్యా సమాచారంతోపాటు జిల్లా విద్యా సమాచారాన్ని సైతం ఆ వెబ్‌సైట్‌లో నిక్షేప్తం చేసి కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారుల మన్ననలు పొందారు.



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న రవి

ప్రత్యేక శైలిలో విద్యాబోధన

అనకాపల్లి: మండలంలోని మారేడుపూడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎర్రా చక్రవర్తి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.

ఎర్రా చక్రవర్తి 1998 డీఎస్సీలో కోటవురట్ల మండలం రాచపల్లి మండల పరిషత్ పాఠశాలలో టీచర్‌గా విధుల్లో చేరారు. తాను చెప్పే పాఠాలు విద్యార్థులకు చేరడమే లక్ష్యంగా ఆయన కృషి చేశారు. వినూత్నంగా బోధించడం వల్ల విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి పెరిగింది. ఆకర్షితులైన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆయన పనిచేసే పాఠశాలలో చేరారు. ఇలా విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంలో ఆయన విశేష కృషి చేశారు.

మారేడుపూడి ఎలిమెంటరీ పాఠశాలలో..

ఆయన 2012లో అనకాపల్లి మండలంలోని మారేడుపూడి ఎలిమెంటరీ పాఠశాలకు బదిలీపై వచ్చినప్పుడు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 17 మంది మాత్రమే ఉండేది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున పాఠశాలను ఎత్తివేస్తారనే ప్రచారం ఉన్న సమయంలో విద్యార్థుల తల్లిదండ్రుల్లో చక్రవర్తి చైతన్యం తీసుకువచ్చారు. ఆయన కృషితో వారి సంఖ్య 47కు చేరింది. మరో అదనపు పోస్టు మంజూరైంది.

పప్పెట్‌షో బోధనపై శిక్షణ

న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రైమరీస్థాయి సీసీఆర్టీ పప్పెట్‌షో ద్వారా విద్యాబోధనపై శిక్షణ పొందారు. అదే విధంగా అస్సాంలోనూ శిక్షణ పొందారు. 2012లో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. 2013లో అనకాపల్లి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. 2016లో సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ప్రభుత్వ విద్యారంగంలో కీలకమైన ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడంలో చక్రవర్తి చేస్తున్న కృషికి తాజాగా జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఇదిలా ఉండగా చక్రవర్తి పనిచేస్తున్న మారేడుపూడి పాఠశాలలో గత నవంబర్ నుంచి క్షీరవాహిని కార్యక్రమంలో భాగంగా 15 మంది దాతల సహకారంతో విద్యార్థులకు పాలను అందిస్తున్నారు.



తల్లి స్ఫూర్తితో..

మేము ఇద్దరు అన్నదమ్ములం. నేను రెండో తరగతి చదువుతున్నప్పుడు తండ్రి చనిపోయారు. తల్లి ఇందుమతి ప్రైవేట్ కాన్వెంట్‌లో పనిచేస్తూ మమ్మల్ని చదివించారు. రెండేళ్ల తరువాత నాన్న ఉద్యోగం అమ్మకు వచ్చింది. ఆమె స్ఫూర్తితోనే టీచర్‌గా మంచి ఫలితాలు సాధిస్తున్నాం.

- ఎర్రా చక్రవర్తి, మారేడుపూడి ప్రాథమిక పాఠశాల, అనకాపల్లి మండలం



క్షీరవాహిని కార్యక్రమంలో పాలు అందజేస్తూ...



విశాఖ వంటల మహారాణి ముఖర్జీకి కిరీటం పెడుతున్న జేసీ సృజన



వంటకాలను రుచి చూస్తూ...



ట్రాఫిక్ నిబంధనలపై యువతి స్కిట్



సెల్‌ఫోన్ మాయలో రోడ్డు దాటుతూ..



కిచెన్ క్వీన్ ముఖర్జీ

- విశాఖ వంటల మహారాణిగా కిరీటం
- సందడిగా పోటీలు

తందూరి ఘుమఘుమలు..నోరూరించే కొరమీను పులుసు..మతిపోగొట్టే నాటుకోడి కూర..చెబుతుంటేనే నోరూరుతోంది కదూ...ఈ వంటకాలన్నీ ఒకచోట డిష్‌లో చేరితో వరెవ్వా...ఇంకేంకావాలి.. ది హిందూ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వంటల పోటీలు నోరూరించాయి. నాన్ వెజ్, వెజ్ విభాగల్లో నిర్వహించిన ఈ వంటల పోటీల్లో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ సృజన మాట్లాడుతూ నగరంలో ఇంత మంది మహిళలు తమ తమ వంటలతో ప్రదర్శనలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఒక్క ఆంధ్రా వంటకాలే కాకుండా పలు రాష్ట్రాల వంటకాలతో పోటీలో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఇలాంటి పోటీల వలన ఒకరికి బాగా వచ్చిన వంట మరొకరు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కట్టెల పొయ్యిపై చేపల పులుసు వండిన ఎం. ముఖర్జీకి విశాఖ వంటల మహారాణి కిరీటం లభించింది. ఈ పోటీల్లో మూడు విభాగాల్లో మూడేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైభవ్ చైర్ పర్సన్ మనోజ మల్లిక గ్రంధీ తదితరులు పాల్గొన్నారు.


- బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు)





తాము తయారు చేసిన వంటకాలతో మహిళలు







సీన్ అదిరింది

రెడీ..వన్..టూ..త్రీ...: బైక్ రైడింగ్ సిద్ధంగా...





ప్రయాణం..ప్రమాదం



ట్రిపుల్ రైడ్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) :

బైక్ పడిపోయింది. ఓ యువతి తల పగిలి రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతోంది. యువతీయువకులు చుట్టూ చేరి సపర్యలు చేస్తున్నారు. బీచ్‌కు వచ్చినవారంతా ఇది చూసి అయ్యో పాపం అంటూ గుమిగూడారు...కట్ చేస్తే హెల్మెట్ ధరించాలంటూ ప్లకార్డులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో ఇదంతా ట్రాఫిక్ అవగాహనలో భాగమని గుమిగూడిన వారంతా ఊపిరి పీల్చుకున్నారు. బీచ్ రోడ్డులో ఆదివారం జూమ్ కార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనపై మన్నేక్విన్ ఛాలెంజ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర డీసీపీ ఫకీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సందర్భాలు ఎలా ఉంటాయో ప్రదర్శన ద్వారా తెలియజెప్పారు. యువత బైకు రైడింగ్‌లంటూ ప్రాణలమీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బైకుపై ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫీలు తీసుకోవటం, ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తమ స్కిట్ల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఆదాయ శాఖ కమిషనర్ రవిశంకర్, త్రీ టౌన్ సీఐ వెంకటరావు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మైనర్ డ్రైవింగ్ నేరం



అధిక వేగంతో వచ్చి ప్రమాదానికి గురైన యువతి (స్కిట్‌లో భాగం)





మద్యం తాగుతూ.. వాహనం నడపొద్దు

అదే జిలుగు.. అదే వెలుగు!

- కనులపండువగా కన్యాశుల్కం
- నాలుగు గంటలు కట్టిపడేసిన నాటకం
- మహాకవి సృజన సకలజన సమ్మోహనం

విశాఖ-కల్చరల్ :

ముక్కుపచ్చలారని బాలికలను పెళ్లి పేరుతో తెగనమ్ముకునే దురాచారంపై మహాకవి గురజాడ ఝుళిపించిన ఖడ్గం మరోసారి తళుక్కుమంది. శతాబ్దం దాటి మరో పాతికేళ్లు గడిచినా, నేటికీ ఏనాటికీ గిలిగింతలు పెడుతూనే చెవి మెలిపెట్టే హాస్యం మరోసారి మనసును పులకింపజేసింది. చర్మం పొరలు దాటి మనసుపై ఛెర్నాకోలాలా ఛెళ్లుమనిపించే వ్యంగ్యం మళ్లీ చురక పెట్టింది. నిత్య సజీవమైన నాటకం మహత్తు ఏమిటో మరోసారి నేటి ప్రేక్షకులకు తనివితీరా అనుభవమైంది. గురజాడ విరచితమై చిరకాల యశస్సు సంపాదించుకున్న తెలుగువారి సాహితీ పరిమళం కన్యాశుల్కం ప్రదర్శనతో ఏయూలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అసెంబ్లీ హాలు రససంద్రమై పొంగిపోయింది. కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ వేడుకలను పురస్కరించుకొని మొజాయిక్ సంస్థ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయోత్సవాలలో భాగంగా ప్రదర్శితమైన కన్యాశుల్కం నాటకం ప్రతి ఒక్కరినీ తన్మయులను చేసింది. నాలుగు గంటల పాటు సాగిన సంక్షిప్త నాటక ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. గురజాడ కలం నుంచి జాలువారి, 125 ఏళ్ల తర్వాత కూడా సజీవంగా ఉన్న అజరామర నాటకం ప్రేక్షకులను కట్టిపడేసింది. మహాకవి రచనా చమత్కృతికి ప్రముఖ కళాకారుల నటనాపటిమ తోడై, నాటకం వీక్షకులను రసవాహినిలో ఓలలాడించింది. కడుపుబ్బ నవ్వించింది. రంగస్థల నటులకు సవాలనదగ్గ ఈ నాటకంలో రాణించడంతో స్థానిక కళాకారుల సంతోషానికి అవధి లేకుండా పోయింది. భాగవతుల రాధాకృష్ణ దర్శకత్వంలో సాగిన కన్యాశుల్కం ప్రదర్శనలో.. మొత్తం నాటకానికే ఆయువుపట్టయిన గిరీశం పాత్రలో ఉదయ్‌కుమార్ ఆకట్టుకున్నారు. అతని శిష్యుడు వెంకటేశంగా బాలనటుడు వినయ్ సమర్థవంతంగా పాత్రను పోషించారు. మొత్తం 'నాటకాన్ని' చిటికెనవేలితో నడిపించిన రసవాహిని మధురవాణి పాత్రలో మణిబాల, రామప్ప ంతులుగా రావాడ సత్యనారాయణ, లుబ్ధావధాన్లుగా జొన్నలగడ్డ సీతారామశాస్త్రి, బుచ్చెమ్మగా మీనా, అగ్నిహోత్రావధాన్లుగా బి.వి.ఎస్. కృష్ణమోహన్, కరటకశాస్త్రిగా పి. సన్యాసిరావు, సౌజన్యారావు పంతులుగా ఈపు విజయకుమార్ తదితరులు నాటకాన్ని రక్తి కట్టించారు. సహజసిద్ధమైన రంగస్థలాంకరణ నాటకానికి మరింత వన్నె తెచ్చింది. ఏళ్లు గడిచినా గురజాడ కన్యాశుల్కానికి గల ఆదరణ తరగలేదని ఆదివారం మరోసారి రుజువైంది. ప్రేక్షకాదరణతో నాటక ప్రదర్శనపై నమ్మకం పెరిగిందని, నిర్వాహకులు మొజాయిక్ సాహిత్య సంస్థ వ్యవస్థాపకుడు, ప్రముఖ కవి రామతీర్థ కొనియాడారు.



కన్యాశుల్కంలో ప్రసిద్ధమైన మంచం సీను

సన్మాన స్వీకర్తలు

కన్యాశుల్కం జాతీయ వేడుకలను పురస్కరించుకొని సాహిత్య సాంస్కృతిక సేవకులను నిర్వాహకులు సన్మానించారు. కన్యాశుల్కం పూర్తి నాటక ప్రదర్శకుడు, ఎస్. కిషోర్, వెలుగు సంస్థ ప్రతినిధి శాసనపు రామినాయుడు, రంగస్థల పోషకులు, రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకుడు బాదంగీర్ సాయి, కన్యాశుల్కం సంక్షిప్త రూపకర్త భాగవతుల రాధాకృష్ణ, నాటక ప్రదర్శనలో సూత్రధారులు ప్రవల్లిక, జ్యోతిర్మయి మళ్ల, ఎస్. స్వరూప, కృష్ణాజీ, ప్రజా వాగ్గేయకారుడు వంగపండు ప్రసాదరావులను రామతీర్థ, పలువురు సాహితీ ప్రముఖులు సన్మానించారు.



నాటక ప్రదర్శన కార్యక్రమంలో మాట్లాడుతున్న రామతీర్థ,



నాటకంలో కరటకశాస్త్రితో మధురవాణి సంభాషణ

సత్తా చూపుతున్న స్టార్టప్ అమ్మాయిలు



సంస్థ గురించి వివరిస్తున్న కోడ్నోవుస్ టెక్నాలజీస్ ప్రతినిధులు

మధురవాడ:

ఆత్మ విశ్వాసం ఆలంబనగా ముందడుగు వేస్తే విజయం తమదేనని ఆ అమ్మాయిలు రుజువు చేస్తున్నారు. సాంకేతిక రంగంలో తమ సత్తాకు పదును పెట్టుకుంటూ గుర్తింపు సంపాదించడానికి ఉరకలేస్తున్నారు. మధురవాడ చేరువలోని మిథిలాపురి ఉడా కాలనీకి చెందిన 'కోడ్నోవుస్ టెక్నాలజీస్' ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన యువతులు స్టార్టప్‌లతో, వెబ్ డిజైనింగ్ వంటి ప్రాజెక్టులతో ఒక్కో అడుగు ముందుకేస్తున్నారు. బీటెక్ పూర్తి చేసిన వెంటనే మిథిలాపురి లే అవుట్‌లోనే ఓ స్టార్టప్ కంపెనీ నెలకొల్పి ఏడాదిగా విజయవంతంగా నడుపుతున్నారు. సంస్థ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ఎండీలు పి. పూజిత, ఎంబీ శివప్రియ, హెచ్ ఆర్ మేనేజర్ కె.మనీషాలత విలేకరులతో మాట్లాడుతూ తమ విజయగాథ వివరించారు. ఇప్పటి వరకు తాము 120కి పైగా వెబ్‌సైట్‌లు పాటు ఇతర సాఫ్ట్‌వేర్‌లు అభివృద్ధి చేశామని, వెబ్‌డిజైనింగ్, ఇతర ప్రాజెక్టులు చేపడుతున్నామని చెప్పారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 17మందికి ఉపాధి కల్పిస్తున్నామని, మరింతమంది ఔత్సాహికులకు కూడా ఈ అవకాశం కల్పించగలమని చెప్పారు. ఉపాధిపై ఆసక్తి ఉన్నవారు "" www. codenovus. com" ద్వారా తమను సంప్రదించవచ్చని తెలిపారు.

మన్యం సతమతం

పాడేరు: ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఐదు రోజులుగా జిల్లా అంతటా వానలు పడుతున్నాయి. అక్కడక్కడా భారీ వర్షాలు నమోదయ్యాయి. జి.మాడుగులలో మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా రాత్రి వరకూ కురిసింది. పంట పొలాలు, లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయం అయ్యాయి. కొన్ని చోట్ల చెరువులకు గండ్లు పడ్డాయి. మత్స్యమాడుగులమ్మ చెరువుకు గండితో మెయిన్‌రోడ్డుపై నీరు పొంగడంతో కొద్దిసేపు వాహనరాకపోకలు నిలిచిపోయాయి.



గునుపూడి ఎస్సీ కాలనీలో కూలిపోయిన ఇల్లు

గెడ్డలో కొట్టుకు పోయి గిరిజనుడు మృతి

జి.మాడుగుల మండలం సొలభం పంచాయతీ ఎగరచ్చపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడు గెడ్డలో కొట్టుకుపోయి మృతి చెందాడు. ఎగరచ్చపల్లికి చెందిన సెర్రెకి రామారావు(36) నిత్యావసర సరకుల కొనుగోలుకు ఎం.నిట్టాపుట్టు వెళ్లాడు. కాలినడకన గ్రామానికి వస్తూ రచ్చపల్లి-ఎగరచ్చపల్లి మధ్యలో ఉన్న గెడ్డను దాటుతూ వరద ఉధృతికి కొట్టుకు పోయాడు. అతని కేకలు విని సమీపంలోని వారు బయటకు తీశారు. అప్పటికే రామారావు చనిపోయాడు.

గునుపూడిలో రెండిళ్లు ధ్వంసం

నాతవరం(నర్సీపట్నం): మండలంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి గునుపూడిలో రెండు ఇళ్లు కూలిపోయాయి.

ప్రమాద స్థాయిలో పెద్దేరు

మాడుగుల: నాలుగు రోజులుగా పరీవాహక ప్రాంతంలో కుండపోతగా వర్షాలకు పెద్దేరులో నీటి మట్టం ప్రమాదస్థాయికి చేరింది. జలాశయం గరిష్ట నీటి మట్టం 137 మీటర్లు. ప్రస్తుతం135.50 మీటర్లకు నీరు చేరడంతో గేట్లు ఎత్తి వెయ్యి క్యూసెక్కులు బయటకు వదులుతున్నట్టు జేఈ రమేష్ తెలిపారు.

ఇక స్మార్ట్ బస్టాపులు!

- రూ.25 కోట్లతో ఏడాదిలో ఏర్పాటు
- టాయిలెట్లు, వైఫై సదుపాయాలు

సాక్షి, విశాఖపట్నం:

నగరంలో బస్సు ప్రయాణమే ఓ పరీక్షనుకుంటే, ఎప్పుడొస్తాయో తెలియని వాటి కోసం నిరీక్షణ అంతకన్నా శిక్ష. ఎండకెండుతూ, వానకు తడుస్తూ కాళ్లు లాగేస్తూ ఉన్నా.. చిన్నాపెద్దా అన్న అంతరం లేకుండా ఓపిగ్గా ఎదురుచూడడం అక్షరాలా అగ్ని పరీక్ష. బస్టాపులు లేకున్నా, ఉన్నవి పాడై.. ఎందుకూ పనికిరాకుండా పోయినా.. అన్యాక్రాంతమైనా.. రోడ్డు మీద పడిగాపులు పడడం ప్రయాణికులకు నిత్యం షరామామూలుగా అనుభవమయ్యే శిక్ష. బస్టాపులను చూస్తే ప్రయాణమంటేనే భయపడే పరిస్థితి సిటీలో ఉంది. లేని బస్టాపులను తలచుకుని నిట్టూర్చడం మన ప్రయాణికులకే చెల్లింది. అయితే ఈ బాధలకు ఇక కాలం చెల్లేట్టు కనిపిస్తోంది. అన్ని అధునాతన సౌకర్యాలతో సరికొత్తవి సిద్ధం కానుండడంతో ప్రయాణికుల కష్టాలు తీరేట్టు కనిపిస్తోంది. స్మార్ట్ నగరంలో స్మార్ట్ బస్టాపులు రాబోతున్నాయి. మరో ఏడాది లోగా ఇవి అందుబాటులోకి రానున్నాయి. ప్రజా రవాణాను మెరుగుపరచే చర్యల్లో భాగంగా, ప్రయాణికులను ఆకట్టుకోవడానికి వీలుగా ఇవి రూపుదిద్దుకోనున్నాయి. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద రూ.25.27 కోట్లు వెచ్చించి వీటిని నిర్మించనున్నారు. తొలిదశలో నగరంలోని వివిధ ప్రాంతాల్లోని 52 చోట్ల ఈ అత్యాధునిక బస్టాపులను ఏర్పాటు చేయనున్నారు. సోలార్ రూఫ్‌టాప్‌తో ఈ బస్టాపులను నిర్మిస్తారు. ఏ-1 రైల్వే స్టేషన్‌లో మాదిరిగా ఈ బస్టాపుల్లో మంచినీరు, మరుగుదొడ్లతో పాటు వైఫై సదుపాయాన్ని కూడా కల్పించనున్నారు. అంతే కాదు.. ఆ రూటులో వచ్చే బస్సు ఎక్కడుందో, ఎంతసేపట్లో ఆ బస్టాపునకు వస్తుందో కూడా తెలియజేసే డిజిటల్ బోర్డులు కూడా అమర్చనున్నారు. ఇప్పటికే నగరంలో డిజిటల్ బోర్డులున్న బస్టాపులు 25 వరకు ఉన్నాయి. అలాగే విశాఖ రీజియన్‌లో తిరిగే వెయ్యి ఆర్టీసీ బస్సులకు జీపీఎస్ సదుపాయం కల్పించారు.

ఈ స్మార్ట్ బస్టాపులు, బస్సులకున్న జీపీఎస్‌ను కమాండ్, కమ్యూనికేషన్ వ్యవస్థను పర్యవేక్షిస్తారు. ఇందుకవసరమైన కమాండ్ కమ్యూనికేషన్ వ్యవస్థకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఇవి యాభై శాతం వరకు పూర్తయ్యాయి.



స్మార్ట్ బస్టాపు స్వరూపమిదీ..

బీఆర్‌టీఎస్ కారిడార్ ఘోరం

- వర్షం కురిస్తే పరిస్థితి దారుణం
- ఎక్కడికక్కడే నిలిచి పోతున్న నీరు
- వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు
- దృష్టి సారించని అధికారులు



బీఆర్‌టీఎస్ కారిడార్‌లో వర్షం కురిస్తే ఇదీ పరిస్థితి

గోపాలపట్నం (విశాఖ పశ్చిమ): జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారుల పనితీరు జనం ఏమైపోతే మాకేంటన్నట్లుగా ఉంది. సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదు. ప్రధాన రహదారులపై ప్రయాణిస్తున్న తమ బాధలకు మోక్షం కలగానే ఉంటోందని జీవీఎంసీ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వందల కోట్ల నిధులు వెచ్చించి గోపాలపట్నంలో చేపట్టిన బీఆర్‌టీఎస్ కారిడార్ పరిస్థితి ఘోరంగా ఉంది. అది కాంట్రాక్టర్ల లాభాలకు, అధికారుల కమిషన్లకు అన్నట్లుందన్న విమర్శలు ఉన్నాయి. కారిడార్ నిర్మాణం ఇంజినీరింగ్ ప్రణాళిక, నాణ్యత లోపాలకు అద్దం పడుతోంది. ఇక్కడ ఫుట్‌పాత్‌ల కింద ప్రధాన కాల్వల నిర్మాణం చేపట్టారు. మూడు లైన్ల రోడ్లు ఉన్నా వర్షం వస్తే నీరు నిలిచిపోతోంది. కొండవాలు ప్రాంతాల నుంచి వచ్చే నీరు కూడా రహదారులపైనే ఉండిపోతోంది. ఇలా నిలిచిన నీరు కాల్వల్లోకి పోయే దారులు లేవు. దీంతో వేలాది ద్విచక్ర వాహన చోదకులు, ఆటోలు, కార్లు, లారీలు, బస్‌ల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటోంది. వర్షం నీరు వాహన చోదకులపైకి చిమ్ముతోంది. జనం గగ్గోలు పెట్టినపుడల్లా జీవీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఫుట్‌పాత్‌లపై పలకలు తీసి చెత్తలు తొలగించడానికి నానా తంటాలు పడుతున్నారు. ఇలా కూడా నీరు నిలిచి పోవడంతో రోడ్ల నుంచి ఫుట్‌పాత్‌లకు కన్నాలు పెట్టి తాత్కాలికంగా నీరు మళ్లిస్తున్నారు. మళ్లీ కొండవాలు నుంచి వచ్చిన మట్టిమేటలతో సమస్యలు ఎదురవుతున్నాయి. దీనిపై గతంలో ఇంజినీరింగ్ అధికారులకు జీవీఎంసీ జోనల్ కమిషనర్ శివాజీ ఎన్ని మార్లు సూచనలు చేసినా స్పందన లేదు. ఇది మా సమస్య కాదంటే మాది కాదని ఇంజినీరింగ్ అధికారులు తప్పించుకునే ధోరణితో వెళ్తున్నారు.

రాంగ్‌రూట్ ప్రయాణాలే..

బీఆర్‌టీఎస్ కారిడార్‌లో ప్రణాళికా లోపాల వల్ల రాంగ్‌రూట్ ప్రయాణాలు తప్పడం లేదు. ఇలా గాజువాక నుంచి.. నగరం నుంచి వచ్చిన వాహనాలు గోపాలపట్నం మీదగా పెందుర్తి, సింహాచలం వైపు ప్రయాణిస్తాయి. వేలాది వాహనాలతో ట్రాఫిక్ కిక్కిరిసిపోతోంది. ఇలాంటి సమయంలో ట్రాఫిక్ పోలీసుల బాధలు వర్ణనాతీతం. గోపాలపట్నం పెట్రోల్ బంకు జంక్షన్ నుంచి కొత్తపాలెం వెళ్లడానికి మలుపు మార్గం లేదు. దీంతో ఇలా బంకు జంక్షన్ నుంచి ట్రాఫిక్ పోలీసుల ఎదురుగానే రాంగ్‌రూట్‌లో వాహనాలు వెళ్తుండడం, ఇలా వెళ్లొద్దని చెబితే ఎలా వెళ్లాలో చెప్పండని ప్రయాణికులు ఆందోళన చెందడం.. ఓ పెద్ద సమస్యగా మారింది.

సెల్లార్లు లేక రోడ్లపైనే పార్కింగ్..



రోడ్లపైనే వాహనాల పార్కింగ్

కారిడార్‌లో తోపుడు బండ్ల వ్యాపారులకే నిబంధనలు తప్ప బడా వ్యాపారులకు లేవు. సెల్లార్ల ఏర్పాటుపై గతంలో కొంతమేర చర్యలు తీసుకున్నప్పటికీ ఫలితం అంతంతమాత్రం. ఇక్కడ నలభై వరకూ సెల్లార్లు ఉండాలని గతంలో ఇచ్చిన నోటీసులు బుట్టదాఖలయ్యాయి. దీంతో వాణిజ్య దుకాణాల వద్ద టూవీలర్లు, కార్లు, ఆటోలు తదితర వాహనాలను రోడ్లపైనే పార్క్ చేస్తున్నారు. రోడ్డు కుదించుకుపోతున్నాయని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సెల్లార్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా ప్రపంచ గిరిజన దినోత్సవం



థింసా నృత్యం చేస్తున్న గిరిజన యువతులు

అక్కిరెడ్డిపాలెం (గాజువాక): ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని భెల్ (హెచ్‌పీవీపీ) టౌన్‌షిప్‌లో గల కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంస్థ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం నేతృత్వంలో జరిగిన వేడుకల్లో పలువురు గిరిజన ప్రతినిధులు, సంస్థ అధికారులు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటం వద్ద ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రతినిధులు గిరిజన హక్కులు, ఆచార సాంప్రదాయాలు, జీవన స్థితిగతులు, గిరిజనులు సాధిస్తున్న అభివృద్ధిపై ప్రసంగించారు. సంస్థలో రిజర్వేషన్ల అమలుపై ఉన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం గిరిజన యువతులు ప్రదర్శించిన థింసా నృత్యం పలువురిని ఆకట్టుకుంది. అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, సంస్థ జీఎం (వోపీఎస్) బి.శ్రీనివాసరావు, డీజీఎం (హెచ్‌ఆర్) కె.సుజన, ఏజీఎం (హెచ్‌ఆర్) వి.తిరుపతిరావు, సంస్థ గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల ఆదినారాయణదొర, ప్రతినిధులు సుభాకర్ సాహూ, బాణావత్తు సైదులు, కె.సుధాకర్, కె.వి.ఆర్.దొర, బి.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

బ్యాంకు, రైల్వే ఉద్యోగాలకు గిరి యువతకు ఉచిత శిక్షణ

పాడేరు: బ్యాంకు క్లరికల్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు ఉద్యోగాల ఎంపికకు గిరిజన యువతీ యువకులకు ఉచిత భోజనం, వసతితో 3 నెలల శిక్షణ ఇవ్వనున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవిపట్టన్‌శెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పాసైన అభ్యర్థులకు పెందుర్తి మండలం వేపగుంట వైటీసీలో శిక్షణ ఇస్తామన్నారు. అర్హులైన నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు తమ పేర్లను ఈనెల 29న కుమ్మరిపుట్టు వైటీసీలో నమోదు చేసుకోవాలన్నారు. అదే రోజు మధ్యాహ్నం వారికి పదో తరగతి స్థాయి ఇంగ్లిష్, మాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో అర్హత పరీక్ష నిర్వహిస్తామన్నారు. అర్హులైన 30 మంది యువకులు, 30 మంది యువతులను ఎంపిక చేసి శిక్షణకు పంపుతామన్నారు.

15న శిష్టకరణ సంఘం జాతీయ సభలు




మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

విజయనగరం అర్బన్: శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 15న విశాఖలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఓబీసీ సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సంఘ జిల్లా కమిటీ విజయనగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిష్టకరణ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ నిర్వహించే సమావేశంలో ఓబీసీ సౌకర్యాలపై సమీక్షిస్తామని తెలిపారు. ఓబీసీ వల్ల కేంద్ర ప్రభుత్వంలో లభించే అవకాశాలు, సందేహాలను నివృత్తి చేయనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ ఓబీసీ విభాగం కన్వీనర్ ఎం.సింహగిరి, జి.జయబాబు, సంఘ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎంపీ తిరుపతిరావు, కార్యదర్శి గౌరీశ్వరరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

గిరి విద్యార్థులకు నాణ్యమైన విద్య

అనకాపల్లి: ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నామని శ్రీనివాస్ ఫాం ప్రతినిధి శ్రీనివాస్ తెలిపారు. అనకాపల్లి మండలంలోని అచ్చియ్యపేట వద్ద ప్రజాచేతన సంస్థలో ఆదివారం నుంచి రెండురోజుల పాటు ఏజెన్సీ ప్రాంత పదో తరగతి విద్యార్థులకు శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏజెన్సీలో శంకరనేతాత ఆటల బడి పేరిట ఎనిమిది విద్యాకేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ విద్యాకేంద్రాల్లో వలంటీర్లు నాణ్యమైన బోధన చేసేందుకు స్కిల్ డెవలప్‌మెంట్, సిలబస్ డెవలప్‌మెంట్ అంశాలపై ఎంపిక చేసిన 20 మందికి రెండు రోజులపాటు శిక్షణ ఇస్తామన్నారు. ముఖ్యంగా ఉన్నత తరగతులకు వెళ్లే గిరి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో సరైన బోధన లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీన్ని అధిగమించేందుకు ఏజెన్సీ లోని ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు తమ సంస్థ ద్వారా వలంటీర్లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తద్వారా వారి ఆహారపు అలవాట్లు, ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

ఉత్సాహంగా స్విమ్మింగ్ పోటీలు



విశాఖ స్పోర్ట్స్: తూర్పుకోస్తా రైల్వే క్రీడా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రైల్వే స్విమ్మింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఓపెన్ క్యాటగిరీ (గ్రూప్ 5) బాలుర 50 మీటర్ల ఫ్రీస్టైల్ విభాగంలో హేమంత్ విజేతగా నిలవగా, 50 మీటర్ల బాక్‌స్ట్రోక్‌లో సాయిసంపత్, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో హేమంత్‌కుమార్, బటర్‌ఫ్లైలో జాన్‌జీవన్ విజేతలుగా నిలిచారు. గ్రూప్ 5 బాలుర విభాగపు 50 మీటర్ల ఫ్రీస్టైల్, బ్రెస్ట్‌స్ట్రోక్‌ల్లో ఎస్.ధ్రువ్, బాలికల 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో మైథిలి, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో సాయితన్వి విజేతలయ్యారు. గ్రూప్ 4 బాలుర విభాగపు 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో దీపక్, బాక్‌స్ట్రోక్‌లో సుషీల్, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో సుషీల్, బటర్‌ఫ్లైలో దీపక్ విజేతలుగా నిలిచారు. బాలికల 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో డింపిల్, బాక్‌స్ట్రోక్‌లో దాక్షాయణి, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో డింపిల్, బటర్‌ఫ్లైలో దాక్షాయణి విజేతలుగా నిలిచారు. గ్రూప్ 1 బాలుర 50 మీటర్ల ఫ్రీస్టైల్‌లో సాజిద్, బాక్‌స్ట్రోక్‌లో విశాల్, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో నవీన్, బటర్‌ఫ్లైలో సునీల్ విజేతలుగా నిలవగా.. బాలికల విభాగపు 50 మీటర్ల బాక్‌స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్‌ల్లో మీనామృత, ఫ్రీస్టైల్, బటర్‌ఫ్లైల్లో ఐషిరా విజేతలుగా నిలిచారు. గ్రూప్ 2 బాలుర విభాగపు ఫ్రీస్టైల్‌లో రాహుల్, బాక్, బటర్‌ఫ్లైల్లో ఆషిష్, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో అరవింద్ విజేతలుగా నిలిచారు. బాలికల విభాగపు ఫ్రీస్టైల్, బ్రెస్ట్‌స్ట్రోక్‌ల్లో లోహిత విజేతగా నిలిచింది. బటర్‌ఫ్లైలో సుచిత్ర విజేతగా నిలిచింది. గ్రూప్ 3 బాలుర విభాగపు 50 మీటర్ల ఫ్రీస్టైల్, బటర్‌ఫ్లైల్లో అనిరుధ్, బాక్‌స్ట్రోక్‌లో లోకేశ్, బ్రెస్ట్‌స్ట్రోక్‌లో వివేక్ విజేతలుగా నిలిచారు. బాలికల విభాగపు బ్రెస్ట్, బటర్‌ఫ్లై అంశాల్లో నాగగ్రీష్మిణి విజేతగా నిలవగా.. ఫ్రీస్టైల్‌లో నిహారిక, బాక్‌స్ట్రోక్‌లో లాలిత విజేతలుగా నిలిచారు.

స్టేట్ చదరంగానికి నిఖిల్, వర్షిణి



చెస్‌లో ప్రతిభ చూపిన చిన్నారులు

విశాఖ స్పోర్ట్స్: స్టేట్ అండర్ 11 చదరంగం పోటీల్లో పాల్గొనేందుకు సాయినిఖిల్, వర్షిణి అర్హత సాధించారు. వీరిద్దరూ నగరంలో జరిగిన జిల్లా సెలక్షన్స్‌లో తొలి స్థానంలో నిలిచారు. ఆడిన ఐదు రౌండ్లలోనూ సాయినిఖిల్ విజయం సాధించగా.. బాలికల విభాగంలో వర్షిణి నాలుగున్నర పాయింట్లతో టాపర్‌గా నిలిచారు. అర్జున కృష్ణన్ నాలుగున్నర పాయింట్లతోనూ.. స్వాతి నాలుగు పాయింట్లతోనూ తర్వాత స్థానాల్లో నిలిచి వీరిద్దరూ జిల్లా తరఫున పాల్గొననున్నారు. జిల్లా చదరంగం పోటీలు స్థానిక వాగ్దేవి పాఠశాలలో ఆదివారం జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

సీనియర్ల సెలక్షన్‌కు వర్షం దెబ్బ

విశాఖ స్పోర్ట్స్: రైల్వే స్విమ్మింగ్ కాంప్లెక్స్‌లో ఆదివారం మధ్యాహ్నం జరగాల్సిన సీనియర్ స్విమ్మింగ్ జట్టు ఎంపిక పోటీలకు వర్షం దెబ్బ తగిలింది. మెన్, వుమెన్ క్యాటగిరీల్లో ఫ్రీస్టైల్, బాక్‌స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లైలతో పాటు ఇండివిడ్యువల్ మెడ్లీ అంశాల్లో పోటీలు జరగాల్సి వుంది. వర్షం కారణంగా ఈ పోటీలు వాయిదా పడ్డాయి. మెన్, వుమెన్ క్యాటగిరీల్లో జిల్లా జట్టుకు ఎంపికైన స్విమ్మర్లను రాష్ట్ర అంతర జిల్లాల స్విమ్మింగ్ పోటీలకు అర్హత కల్పించనున్నారు. స్టేట్ మీట్ విశాఖలోని అక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సెప్టెంబర్ 10న జరగనున్నాయి.

2న సబ్ జూనియర్స్ బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: విశాఖ జిల్లా సబ్ జూనియర్ బాలుర, బాలికల జట్లను సెప్టెంబర్ 2న ఎంపిక చేయనున్నారు. పోర్ట్ ఔట్‌డోర్ బాస్కెట్‌బాల్ కోర్టులో ఈ ఎంపిక నిర్వహించనున్నారు. 2004 జనవరి 1, లేదా ఆ తర్వాత జన్మించిన క్రీడాకారులు ఎంపికలో పాల్గొనవచ్చని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘ కార్యదర్శి రామయ్య తెలిపారు. జనన ధ్రువీకరణ పత్రంతో ఎంపికలకు హాజరు కావల్సి ఉంటుందన్నారు.

ఎల్ఐసీ గేమ్స్‌కు శర్మ ఎంపిక

విశాఖ స్పోర్ట్స్: ఆల్ ఇండియా ఎల్ఐసీ గేమ్స్‌లో భాగంగా నిర్వహించనున్న టేబుల్‌టెన్నిస్ పోటీలకు విశాఖ ఎల్ఐసీలో పనిచేస్తున్న డీవీఎస్ఎస్ శర్మ ఎంపికయ్యారు. ఈ పోటీలు నవంబర్ 9 నుంచి 12 వరకు భువనేశ్వర్‌లో జరగనున్నాయి. జోనల్ సెలెక్షన్స్‌లో పాల్గొన్న శర్మ ఎనిమిదేళ్లుగా టేబుల్‌టెన్నిస్ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయన్ని ఎల్ఐసీ ఉద్యోగులు అభినందించారు.

ఏటీపీ నిర్వహణలో నిర్లక్ష్యమేల?

- బోర్డు కూడా లేని విద్యుత్ బిల్ కలెక్షన్ సెంటర్
- రెండు నెలలు గడుస్తున్నా ఇదే పరిస్థితి

మధురవాడ:

ఏపీ ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ విద్యుత్ వినియోగదారులు అన్ని వేళలా బిల్లులు చెల్లించడానికి ఉపయోగ పడే ఏటీపీ మిషన్ ఏర్పాటు చేసి రెండు నెలలు కావస్తున్నా కనీసం సమాచారం గల ఫ్లెక్సీలు వంటివి ఏర్పాటు చేయలేదు. దీంతో ఇక్కడ మిషన్ ఉందన్న విషయమే తెలియక ప్రయోజనం నెరవేరడం లేదు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన అధికారులకు బోర్డు ఏర్పాటు చేయాలనే ఆలోచన లేక పోవడం శోచనీయం. మధురవాడ సెక్షన్


ఎనీటైమ్ కలెక్షన్ సెంటర్

ఆఫీసులో ఒక మూలన చెట్లు, తుప్పలు ఉన్న వైపు ఉండడంతో ఇక్కడ ఉన్న మిషన్ కూడా లోపలికి వెళ్లేంత వరకు తెలియడం లేదు. దీంతో ఇక్కడ కౌంటర్ల వద్దకు బిల్లులు చెల్లించ డానికి వచ్చిన వారు సమయం దాటిపోయాక వెనుదిరగడం, మాన్యువల్ కౌంటర్లు పనిచేసే సమయాల్లోనే రావడం వంటివి జరుగుతు న్నాయి. భీమిలి, విశాఖ తూర్పు, పడమర, పెందుర్తి నియోజక వర్గాలకు కేంద్రం అయిన


మిషన్ వద్ద ఉన్న సహాయకురాలు

విశాఖ జోన్-3 కార్యాలయం వద్దే ఇంత నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ హైవే వైపు బోర్డు, ఇది పనిచేసే విధానం, అందే సేవలు, పని వేళలు గురించి ఫ్లెక్సీల ఏర్పాటుకు కనీసం ఉన్నత స్థాయి అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు వినియోగదారు లు, స్థానికులు కోరుతున్నారు.


గణేశుడితో సంగివలస పోలమాంబయూత్ అసోసియేషన్ సభ్యులు గరికిన వెంకట్ తదితరులు


కొమ్మాది వైఎస్సార్‌కాలనీలో మట్టిగణపతితో యువకుడు హరీష్



'ఈఎస్ఐ'లో సదస్సు నేడు

తగరపువలస: చిట్టివలస కార్మికరాజ్య బీమా సంస్థ(ఈఎస్ఐ)లో సోమవారం ఉదయం 10.30 గంటలకు కార్మికుల సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. కార్మికులు తరలిరావాలని సంస్థ బ్రాంచి మేనేజర్ పి.రఘునాథ్ కోరారు.

అభ్యాగులకు అండగా ..

పాతపోస్టాఫీసు: అభా గ్యులకు అండగా, అమ్మలా సేవలు చేసిన మదర్ థెరిసా అందరికి ఆదర్శప్రాయురాలని వక్తలు పేర్కొన్నారు. యువ చైతన్య సేవా సంఘం, స్వర్ణకార సంఘం సంయుక్తంగా టౌన్‌హాలు రోడ్డులో మదర్ థెరిసా జయంతి వేడుకలను నిర్వహించారు.

వెనుకబడిన తరగతుల సమస్యలపై పోరాటం

మధురవాడ: నేషనల్ యూనియన్ ఆఫ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ అండ్ మైనార్టీస్ వెల్ఫేర్ మధురవాడ నూతన కార్యవర్గం ఆదివారం ఎంపికైంది. అయ్యప్పనగర్‌లో ఆ సంఘ అధ్యక్షుడు మల్లువలస జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంక్షేమం కోసం పోరాడుతామని స్పష్టం చేశారు.

నూతన కార్యవర్గం ఇదే

సంఘ గౌరవాధ్యక్షుడిగా మల్లువలస జగదీశ్వరరావు, అధ్యక్షుడిగా ఎండీ జియావుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా నూకవరపు బాబ్జీ, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఫాస్టర్ పి. సంజీవయ్య, కోశాధికారిగా గెడ్డం సుందరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పతివాడ అశోక్, ఉపాధ్యక్షులుగా పి.


ఎంపికైన నూతన కార్యవర్గం

అప్పన్న, తమ్మినేని జగన్నాథం, రేలంగి వెంకటరమణ, షేక్ రేష్మా, షేక్ అబ్దుల్ జబార్, అల్లు శంకరరావు, కార్యదర్శులుగా పిళ్లా రామ పాత్రుడు, షేక్ కరీం, పందిరి రాము, శివ, పిళ్లా ఈశ్వరరావు, ఎండీ మస్తాన్ షరీఫ్, భాజిత్ భేగ్, న్యాయ సలహాదారుగా పంపాన అప్పలరాజులతో కార్యవర్గం ఎంపికైంది.

జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై

తగరపువలస: గణేషుడి నిమజ్జనోత్సవాలు కార్మికవాడలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇక్కడ నుంచి విగ్రహాలను ఊరేగింపుగా భీమిలిలోని తీర ప్రాంతంతో పాటు తగరపువలస, చిట్టివలస గోస్తనీనదిలో టి.నగరపాలెం, పాత వంతెన, జూట్‌మిల్లు అవుట్‌గేట్ వద్ద నిమజ్జనం నిర్వహించారు. జీవీఎంసీ, పోలీసులు నిమజ్జనోత్సవాలకు ఏర్పాట్లు చేశారు.


చిట్టివలస బ్రాహ్మణవీధి నుంచి గోస్తనీనదిలో నిమజ్జనానికి తరలిస్తున్న విగ్రహం

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు


ముగ్గులను తిలకిస్తున్న మహిళలు


ముగ్గులు వేస్తున్న మహిళలు

పద్మనాభం:

మండలంలోని కోరాడ పంచాయతీ గెద్దపేటలో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. సుమారు 80మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులు వేశారు. వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ఆధ్యర్యంలో ఈ పోటీలు జరిగాయి.

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో...

వాంబేకాలనీ(మధురవాడ): వాంబే కాలనీలో మొగదారమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు సహాయ సహకారాలతో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నిర్వహించి పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మనీష, జగదీశ్వరి, ఉషలు నిలిచారు. విజేతలకు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పీవీజీ అప్పారావు, వేగి మహేశ్వరరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పైడిరాజు, సుబ్బు, బాలు, రామిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

పోటాపోటీగా అన్నసంతర్పణలు


చంద్రంపాలెంలో అన్న సమారాధన ప్రారంభిస్తున్న నాయకులు


అన్నసంతర్పనను ప్రారంభిస్తున్న ప్రసాద్

మధురవాడ: జీవీఎంసీ ఐదో వారుల్డో లో ఆదివారం పలు చోట్ల అన్న సమారాధనలు జరిగాయి. చంద్రంపాలెం భరత్‌నగర్‌లో హృషిత హైట్స్, భరత్ రెసిడెన్సీ, శ్రీ లక్ష్మి నిలయం తదితర అపార్టుమెంట్స్‌లో అన్నసమారాధన నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పిళ్లా సత్యనారాయణ, వివిధ అపార్ట్‌మెంట్‌ల నాయకులు సీహెచ్ జగన్‌మోహన్‌రెడ్డి, దుర్గా కృష్ణ ప్రసాద్‌లు ప్రారంభించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. నాయకులు సన్యాసిరావు, గణపతి, కోడెం యామిని రవికుమార్, కళ్యాణిశ్రీధర్‌రెడ్డి, పార్వతమ్మ, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో అన్నదానం

పీఎంపాలెం: నిత్యం సందర్శకులతో కళకలలాడే శిల్పారామంలో ఆదివారం మధ్యాహ్నం వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్న సమారాధన నిర్వహించారు. స్థానిక పరిపాలన అధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షణ జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

బాలాజీనగర్‌లో...

తగరపువలస(మధురవాడ): జీవీఎంసీ భీమిలి జోన్ తగరపువలస బాలాజీ నగర్‌లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. దీనిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమిలి టౌన్ యూత్ ప్రెసిడెంట్, మాజీ కౌన్సిలర్ జగ్గుపిల్లి ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు కోండ్రు రమణ, పిళ్లా రాజేష్, జగ్గుపల్లి నాని, పుర్రి ఈశ్వరరావు, అర్జి బాల, చిన్ని సురేష్ పాల్గొన్నారు.

నిధులున్నా శ్రద్ధ సున్నా

నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఖర్చు చేయడంలో ఎమ్మెల్యేలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. నామినేషన్ పద్ధతిలో పనుల పంపకాలపై చూపించిన శ్రద్ధ పనుల పురోగతిపై చూపడం లేదు. జిల్లాకు మంజూరైన ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంలో జిల్లా రాష్ట్రంలో అట్టడుగున ఉండడమే దీనికి నిదర్శనం.

- ఇది మన ఎమ్మెల్యేల నిర్వాకం
- నత్తనడకన ఎస్‌డీఎఫ్ నిధుల వినియోగం
- జిల్లాకు రూ. 45.54 కోట్లు విడుదల
- ఖర్చు చేసింది రూ. 5.86 కోట్లే
- మొత్తం ఖర్చు చేస్తే అదనపు నిధులు


ఎస్‌డీఎఫ్ నిధులతో అనకాపల్లిలో నిర్మించిన బస్‌స్టాప్

సాక్షి విశాఖపట్నం:

రెండేళ్ల పోరాటంతో ఎమ్మెల్యేల చేతికి నిధులు వచ్చాయి. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. నామినేషన్ పద్ధతిలో పనులన్నీ పంపకాలు చేసి పర్సంటేజీలు రాబట్టుకున్నారు. పనులు ఏ విధంగా సాగుతున్నాయి... నాణ్యత.. ప్రగతిపై మాత్రం వారు ఆసక్తి చూపడం లేదు.

ఇదీ పరిస్థితి

జిల్లాకు ఎస్‌డీఎఫ్ కింద 204-15, 2015-16 సంవత్సరాలకు గానూ 45.54 కోట్లు మంజూరు అయ్యాయి. వీటికి మరో 3.30 కోట్లు ఉపాధి నిధులను కూడా జోడించి 1075 పనులు మంజూరు చేశారు. గడిచిన ఏడాదిన్నరలో కేవలం 388 పనులు మాత్రమే పూర్తి చేశారు. ఇందుకోసం రూ. 5.86 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

518 పనులు ప్రారంభమెప్పుడో?

కాగా రూ. 30.21 కోట్ల విలువైన 518 పనులు నేటికీ ప్రారంభం కాలేదు. మరో 69 పనులు పురోగతిలో ఉన్నాయి.

నియోజకవర్గం	మంజూరైన పనులు	మంజూరైన నిధులు	పూర్తయిన పనులు	ఖర్చు చేసిన నిధులు
అనకాపల్లి	87	రూ.4 కోట్లు	12	రూ. 25.21 లక్షలు
అరకు	153	రూ. 6 కోట్లు	14	రూ.47 లక్షలు
భీమిలి	11	రూ.1.96 కోటు	0	0
చోడవరం	170	రూ. 2.80 కోట్లు	102	రూ.94 లక్షలు
మాడుగుల	296	రూ. 3.97 కోట్లు	143	రూ.90.97 లక్షలు
నర్సీపట్నం	80	రూ.4కోట్లు	46	రూ.1.47 కోట్లు
పెందుర్తి	61	రూ.3.53 కోట్లు	12	రూ.50 లక్షలు
పాయకరావుపేట	46	రూ. కోటి 48 లక్షలు	30	రూ.54.36 లక్షలు
విశాఖ ఈస్ట్	31	రూ. 4 కోట్లు	3	రూ.28 లక్షలు
విశాఖ నార్త్	16	రూ.2.45 కోట్లు	0	0
విశాఖ సౌత్	13	రూ. 4 కోట్లు	0	0
విశాఖ వెస్ట్	28	రూ.3.55కోట్లు	0	0
యలమంచిలి	83	రూ. 3.80 కోట్లు	24	రూ.41లక్షలు
మొత్తం	1075 పనులు	రూ. 45.53 కోట్లు	388	రూ. 5.86 కోట్లు

పాడేరుపై వివక్ష

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రాతినిధ్యం వహిస్తున్న పాడేరుకు ఒక రూపాయి కూడా కేటాయించలేదు. మరో ప్రతిపక్ష ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న మాడుగులకు రూ. 4 కోట్లు మంజూరు చేసినప్పటికీ ఆ నిధులను ఖర్చు చేసే బాధ్యత అక్కడ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడుకు అప్పగించారు. ఆరంభంలో కిడారి సర్వేశ్వరరావు వైఎస్సార్‌సీపీలో ఉండడంతో మాజీ ఎమ్మెల్యే సివిరే సోమ పేరిట అరకు నియోజకవర్గానికి రూ. 4 కోట్లు మంజూరు చేశారు. ఆ తర్వాత కిడారి సర్వేశ్వరరావు టీడీపీ గూటికి చేరడంతో ఆయనకు మరో రెండు కోట్లు కేటాయించారు. అయితే ఇక్కడ పనుల కేటాయింపులో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో జిల్లాలో అత్యల్పంగా ఇక్కడ పనులు సాగుతున్నాయి. మొత్తం నిధులు ఖర్చు చేస్తేనే 2016-17 కి నిధులు మంజూరు చేస్తారు. అయినప్పటికీ ఎమ్మెల్యేల్లో మాత్రం చలనం లేదు. పల్లె వాసుల కష్టాలు వీరికి పట్టడం లేదు.

డ్రగ్స్, మద్యం నియంత్రణపై

అవగాహన ర్యాలీ


ప్లకార్డులతో యువతీ యువకులు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): డ్రగ్స్, మద్యం యువతను పెడతోవ పట్టిస్తోందని ఆశ్య హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్కేబీచ్ నుంచి వైఎంసీఏ వరకు యువతీ యువకలు ప్లకార్డులు పట్టుకుని వాక్ చేశారు. ప్రస్తుత సమాజంలో యువత మద్యం, డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని... ఇలాంటి రుగ్మతుల నుంచి యువతను కాపాడడం కోసం ఆశ్య హెల్త్ ఫౌండేషన్ పనిచేస్తుందని ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో నల్లా గోపీచంద్, గౌతమ్ ప్రణయ్‌కుమార్ పాల్గొన్నారు.

మురళీనగర్‌లో డెంగ్యూ!

- ఏటా నమోదవుతుండడంతో ఆందోళన
- అధికారుల నిర్లక్ష్యం కారణమని ఆరోపణ
- పర్యటించిన ఏఎంహెచ్‌వో


దోమల నిర్మూలనపై స్థానికులకు వివరిస్తున్న ఏఎంహెఓ మురళీమోహన్

మురళీనగర్ (విశాఖ ఉత్తర) :

మురళీనగర్ పరిసరాల్లో డెంగ్యూ వ్యాధి వ్యాపించిది. ఈ ప్రాంతంలో ప్రతి ఏడాది ఒక కేసు నమోదవుతోంది. అయినా మలేరియా నిర్మూలన అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండకపోవడం విడ్డూరం. గతంతో ఎన్‌జీజీఓస్ కాలనీ, రామాలయం వెనక వీధిలో డెంగ్యూ వ్యాపించిది. ప్రస్తుతం 38వ వార్డు పరిధి మురళీనగర్ సెక్టార్-8 బాలభాను పాఠశాల సమీపంలో కె.కృష్ణవేణి(42)అనే మహిళకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపించాయి. దీంతో ఆమెను కేజీహెచ్‌కు తరలించి వైద్యం చేయించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి మెరుగు పడినా మురళీనగర్‌లో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో శానిటరీ సిబ్బంది, మలేరియా సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువులు విమర్శిస్తున్నారు. విషయం తెలుసుకున్న జోన్-4 ఏఎంఅండ్ హెచ్‌ఓ ఎంవీవీ మురళీమోహన్ పర్యవేక్షణలో సిబ్బంది ఆదివారం ఈ ప్రాంతంలో దోమల నిర్మూలన చర్యలు తీసుకున్నారు. వార్డులో 65 ఇళ్లల్లో ఫాగింగ్ చేశారు. ఏంటీ లార్వా ఆపరేషన్‌లో భాగంగా మంచినీటి ట్యాంకుల్లో సెమీఫాస్ మందు కలిపారు. మనీ ప్లాంట్ పెంచే సీసాల్లో నీరు మార్చకపోవడం, కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ వల్ల డెంగ్యూ క్రిములు వ్యాపిస్తాయని డాక్టర్ మురళీమోహన్ చెప్పారు. డ్రైడే పాటించాలని స్థానికులకు సూచించారు. డ్రమ్ముల్లో నీరు పట్టుకున్నప్పుడు గుడ్డ మూత పెట్టుకోవాలని సూచించారు. దోమ కుట్టడం వల్ల తీవ్ర జ్వరం, కంటి వెనుక నెప్పి, వస్తుందని చెప్పారు. వెంటనే డాక్టర్‌కు చూపించి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టరు ఎన్.సూరిబాబు, మలేరియా ఇన్‌స్పెక్టరు రామచంద్రరావు పాల్గొన్నారు.

డిపోలకూ ఈ-పాస్ ద్వారా సరకులు

ప్రయోగాత్మకంగా భీమిలి కె.కోటపాడు మండలాల ఎంపిక

నాతవరం(నర్సీపట్నం):

త్వరలో మండల కేంద్రాల్లో సివిల్ సప్లై గోదాముల నుంచి రేషన్ డిపోలకు ఈపాస్ యంత్రం ద్వారా బియ్యం తదితర సరకులు సరఫరా చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోగల పౌర సరఫరా గిడ్డంగులకు ఈ పాస్ యంత్రాలు సరాఫరా చేశారు. ప్రస్తుతం డీలర్లకు ఎంఎల్‌సీ పాయింట్ నుంచి తూకం పద్ధతిపై నిత్యావసర సరకులు చేరవేస్తున్నారు. గ్రామాల్లో రేషన్‌కార్డు లబ్ధిదారులకు మాత్రం ఏడాదిన్నర కాలంగా ఈ పాస్ యంత్రాల ద్వారానే నిత్యావసర సరుకులను ఇస్తున్నారు. దీనివల్ల తమకు నష్టం కలుగుతోందని డీలర్లు కొంతకాలంగా అందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రయోగాత్మకంగా తొలుత భీమిలి, కె.కోటపాడు మండలాల్లో డీలర్లకు ఈ పాస్ యంత్రాల ద్వారా సరకులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఈ పద్ధతి బాగుంటే అక్టోబరు నుంచి జిల్లా అంతటా అమలు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు ఇప్పటికే ఎంఎల్‌సీ పాయింట్ల వద్ద పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. ఇదేగనుక అమలు జరిగితే తాము పడుతున్న ఇబ్బందులకు కొంతవరకు తమకు కొంత ఇబ్బందులు తప్పుతాయని డీలర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మరుగుదొడ్ల నిధులు స్వాహా

గిరిజనులు, సీపీఎం నేతల ఆరోపణ


నగదు డ్రా చేసినట్లు పత్రాలు చూపుతున్న లబ్ధిదారులు, సీపీఎం నేతలు

అరకులోయ: మండలంలోని పెదలబుడు పంచాయతీ పరిధిలోని గంజాయిగుడ గిరిజనులకు చెందిన మరుగుదొడ్ల బిల్లులను అధికారులు స్వాహా చేసినట్లు సీపీఎం అరకు డివిజన్ కార్యదర్శి కిల్లో సురేంద్ర, మండల కార్యదర్శి పొద్దు బాలదేవ్ ఆరోపించారు. ఆదివారం బాధిత గిరిజనులతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గంజాయిగుడలోని 11 మంది, పిట్టమామిడి వలస గ్రామాలకు చెందిన నలుగురు గిరిజనులు మరుగుదొడ్లు నిర్మించుకుంటే.. ప్రభుత్వం విడుదల చేసే నిధులను బినామీలైన శెట్టి వెంకటరావు, కె. రవి రాజ్‌కుమార్‌లతోపాటు అరకులోయ మండలంలోని ఉపాధి పథకం టెక్నికల్ అసిస్టెంట్ గుమ్మ శివ కృష్ణ తమ బ్యాంకు ఖాతకు జమ చేయించుకున్నారన్నారు. అంతే కాకుండా పెదలబుడు, చినలబుడు పంచాయతీ పరిధిలోని గ్రామాల గిరిజనులకు మరుగుదొడ్లు నిర్మించినట్లు తప్పుడు లెక్కలు చూపిస్తూ (ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ వెబ్ రిపోర్ట్, ఎఫ్‌టీఓల ప్రకారం) మొత్తం సొమ్ము తమ బ్యాంక్ ఖాతాలకు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారన్నారు. రవిరాజ కుమార్ అనే వ్యక్తి అరకులోయ ఏపీడీ భ్రమరాంభ బంధువు కావడంతో ఇంత నిధులు పక్కదారి పట్టించారన్నారు. ఈ అవినీతిబాగోతంలో ఎవరెవరున్నారన్నదానిపై ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై పూర్తి ఆధారాలతో కలెక్టర్ తోపాటు సీఎం పేషీకి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. సమావేశంలో బాధితులు బోయి అప్పారావు, బోయి జెటియ, తదితరులు పాల్గొన్నారు.

పేరు గొప్ప..ఊరు దిబ్బ

- గతమెంతో ఘనం
- శిథిలావస్థకు చేరుకున్న పోర్టు క్వార్టర్లు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


నిర్వహణకు నోచుకోని పోర్టు క్వార్టర్లు, వీటి కిటికీలు, తలుపులు బాధ దేవుడికెరుక..

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : దేశంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న పోర్టుల్లో విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఒకటి. అలాంటి పోర్టు ట్రస్టు సంస్థ తన ఉద్యోగుల కోసం నిర్మించిన పోర్టు హౌసింగ్ కోలనీ (పోర్టు క్వార్టర్స్) ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. తొలుత ఈ క్వార్టర్స్ కంచరపాలెం, సాలగ్రామపురంలలో ఉండేవి. కాలక్రమేణా కంచరపాలెం క్వార్టర్స్‌ను స్టోరింగ్ ప్లేస్‌గా మార్చారు. సాలగ్రామపురం పోర్ట్ క్వార్టర్స్‌ను 1972లో ఏర్పాటు చేశారు. ఒకప్పుడు క్వార్టర్ కావాలంటే ఉద్యోగులు చాలా కాలం వేచి ఉండాల్సిన పరిస్థితి. అనంతర కాలంలో ఈ క్వార్టర్స్‌లో నివసించేందుకు ఎవరూ ఆసక్తి చూపించకపోవడంతో ఇదే క్వార్టర్స్‌ను సీఐఎస్ఎఫ్‌కు కూడా కేటాయించారు. అయినా ఆ క్వార్టర్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఈ క్వార్టర్స్ ఖాళీగా, నిరుపయోగంగా, అసాంఘిక కార్యకలాపాలకు నెలువగా మారిపోయాయి. ఒకప్పుడు ఎంతో మందితో కళకళలాడిన పోర్ట్ క్వార్టర్స్ నేడు నివాసితులు లేక బోసిపోయాయి.


కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న క్వార్టర్లు


రక్షణగోడ కూలి ప్రమాదకరంగా మారిన కల్వర్టు

మూడు ప్రధాన విభాగాలు :
పోర్టు క్వార్టర్లలో ప్రధానంగా మూడు విభాగాలున్నాయి. టైప్–1, టైప్–2, టైప్–3, వీటిలో టైప్ – 1 క్వార్టర్స్‌కు సంబంధించి మొత్తం 50బ్లాకుల్లో 948యూనిట్లు ఉన్నాయి. వీటిని క్లాస్ –4 ఉద్యోగస్థులు, పూల్ కళాసీలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి కేటాయిస్తుంటారు. అవి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. కేవలం 150యూనిట్లలో మాత్రమే ఉద్యోగస్తులుంటున్నారు. వారిలో కూడా భయం కనిపిస్తోంది. అంటే దాదాపు 800మంది యూనిట్లు నివాసితులు/నిర్వహణకు నోచుకోని పరిస్థితిలో ఉన్నాయి.

టైప్–2 క్వార్టర్స్ : 88 బ్లాకుల్లో 528యూనిట్లు ఉండగా వీటిలో కేవలం 328 యూనిట్లలో మాత్రమే ఉద్యోగస్తులు నివసిస్తున్నారు. టైప్–3క్వార్టర్స్ 18బ్లాకుల్లో 108యూనిట్లు ఉన్నాయి. వీటిలో కేవలం 40మాత్రమే నివాసయోగ్యంగా ఉన్నాయి. ఈ టైప్–3 క్వార్టర్స్ ఒకప్పుడు ఆఫీసర్స్ కేడర్‌కు మాత్రమే ఇచ్చేవారు. ఈ క్వార్టర్స్ ప్రస్తుతం పేకాట, మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మారాయి.

కొన్ని బ్లాకులను ఇతర వ్యక్తులు మరుగుదొడ్లకు కూడా వినియోగిస్తున్నారు. ఈ క్వార్టర్స్‌కు సరైన నిర్వహణ లేక విలువైన సామగ్రి కూడా మాయమైంది. చాలా బ్లాకుల్లో గుమ్మాలు, కిటికీలు, గ్రి ల్స్, పైపులు చోరీకి గురయ్యాయి. మరికొన్ని క్వార్టర్స్ కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి. కార్వర్లలో ఒకప్పుడు ఎంతో అందంగా, పిల్లలకు ఆహ్లాదాన్ని పంచిన పార్కులుండేవి. ప్రస్తుతం వాటిని చూస్తుంటే జాలేస్తోంది. పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాలతో నిండిఉన్నాయి.

స్థలం లీజుకు ఇచ్చే ప్రతిపాదన ఉంది



పోర్ట్‌క్వార్టర్స్‌కు సంబంధించి త్వరలో (టైప్ – 1) క్వార్టర్స్‌ను పూర్తిగా తీసివేసి ఈ స్థలాన్ని లీజుకిచ్చే ప్రతిపాదన ఉంది, టైప్–1క్వార్టర్స్‌లో నివసిస్తున్న ఉద్యోగులు అర్హులు కాకపోయినా, వీరిని టైప్–2 క్వార్టర్స్‌లోకి మార్పు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. టైప్–2క్వార్టర్స్‌కు మరమ్మతులు చేయించి ఉద్యోగస్తులకు కేటాయించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. రైల్వేక్వార్టర్స్ మాదిరి పోర్ట్‌క్వార్టర్స్‌లో కూడా చుట్టూ ప్రహరిగోడ, ఫెన్సింగ్ గానీ ఏర్పాటు చేస్తే బావుంటుంది. సీసీటీవీలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే దొంగలను ఆటకట్టించొచ్చు.

–ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్, విశాఖ పోర్ట్ ట్రస్ట్ ఐవోడబ్ల్యూ అధికారి

తెలుగుభాష దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సమైక్య భారతి సభ్యులు

పెదవాల్తేరు (విశాఖ తూర్పు) : తెలుగుభాషా దినోత్సవం నేపథ్యంలో తెలుగుభాషా వేడుకలకు సంబంధించి ఆదివారం మద్దిలపాలెం తెలుగు తల్లి విగ్రహం వద్ద సమైక్య భారతి సభ్యులు వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 29న తెలుగు భాషా దినోత్సవ నేపథ్యంలో నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలతో కూడిన బ్యానర్, పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోపిదేవి విజయగోపాల్, కార్యదర్శి దుగ్గిరాల విశేశ్వరయ్య, కోరుకొండ కొండలరావు పాల్గొన్నారు.

బాణసంచా స్వాధీనం : ఇద్దరి అరెస్ట్


స్వాధీనం చేసుకున్న బాణసంచా

భీమునిపట్నం : అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచాతో పాటు, మందుగుండు సామాగ్రిని ఆదివారం సాయంత్రం భీమిలి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. ఎగువపేటకు చెందిన బాడిదబోయిన గంగాధరరావు (37), తోటరాజు (35) సమీపంలోని నేరెళ్లవలసల కాలనీలోని ఓ గదిలో బాణసంచా నిలువ ఉంచడంతో పాటు సొంతానికి మందుగుండు కూడా తయారు చేశారు. ఈ సమాచారంపై పోలీసులు దాడి చేసి రూ. లక్ష విలువైన మందుగుండు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు. సీఐ బాలసూర్యారావు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా సిద్ధం చేసిన బాణసంచాను స్వాధీనం చేసుకున్నామని, అక్రమ రవాణాకు పాల్పడేవారెవరైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

చెన్నై ఎగ్జిబిషన్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ విద్యార్థులు

ఆరిలోవ (విశాఖ తూర్పు) : దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లవుతున్న సందర్భంగా హిందుస్తాన్ పెట్రోలియం లిమిటెడ్ ఆధ్వర్యంలో చెన్నైలో ఆదివారం మెగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. దీన్ని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌కు విశాఖ నుంచి ఆరిలోవలో హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవెలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు హాజరయ్యారు.

ఇక్కడ చేపడుతున్న కార్యకలాపాలను దృశ్య, శ్రవణ మాధ్యమాల ద్వారా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు ఆకర్షణీయుడైన వెంకయ్య సంస్థ విద్యార్థులను అభినందించారని ఇన్‌స్టిట్యూట్ చీఫ్ మేనేజర్ సి.వి నరిసింహదాస్ తెలిపారు.

పాఠశాలలో కంప్యూటర్లు దొంగిలించిన ఇద్దరి అరెస్టు

కె.కోటపాడు (మాడుగుల) :


కంప్యూటర్, మానిటర్లు, నిందితులతో పోలీసులు

మండలంలోని మేడిచర్ల పాఠశాలలో చోరీకి గురైన మానిటర్లు, ఒక సీపీయూను ఎ.కోడూరు పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. గతేడాది ఫిబ్రవరిలో పాఠశాలలో మానిటర్లు, సీపీయూ చోరీకి గురయ్యాయి. పాఠశాల నిర్వాహకుల ఫిర్యాదు మేరకు అప్పట్లో కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ మొదలెట్టారు. గ్రామంలో విచారణ నిర్వహించగా ఇదే గ్రామానికి చెందిన యువకులు పొట్లాడ వెంకటరావు, బొడ్డు నాయనపాత్రుడులపై అనుమానం కలిగినట్టు ఎస్.ఐ ఎ.సత్యనారాయణ తెలిపారు. వీరిని విచారించగా కంప్యూటర్ సామగ్రి చోరీ చేసినట్టు ఒప్పుకున్నారు. దీంతో సామగ్రిని స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించారు.

దూరవిద్యకు ఫీజులుం!

- చింతపల్లి, గూడెంకొత్తవీధిలో దళారుల దందా
- పాస్ గ్యారంటీ పేరిట అధిక మొత్తం ఫీజు వసూలు

చింతపల్లి (పాడేరు) : దూర విద్య ద్వారా నిర్వహిస్తున్న పరీక్షలు.. కొందరు దళారులకు వ్యాపారంగా మారాయి. పాస్ గ్యారంటీ పేరుతో అధిక మొత్తం ఫీజులు వసూలు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాలు, మీ–సేవ కేంద్రాల్లో అసలు రుసుముకే ఫీజులు చెల్లించే వెసులుబాటు ఉన్నప్పటికీ.. పాస్ కావాలంటే తమ ద్వారా చెల్లిస్తేనే అవకాశముంటుందని అభ్యర్థులను తప్పుదారి పట్టిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. మధ్యలో బడి మానేసిన వారు, పదోన్నతులు పొందాలనుకునే వారు ఎక్కువగా పదో తరగతి, ఇంటర్ పరీక్షలను దూర విద్య ద్వారా రాస్తున్నారు. చింతపల్లిలోని బాలుర వసతి గృహం–1, గూడెంకొత్తవీధి బాలికల ఆశ్రమ పాఠశాలతో పాటు పాడేరులో ఏటా వేసవి సెలవుల్లో దూర విద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. సెప్టెంబర్ నుంచి పరీక్ష ఫీజు చెల్లించాలి. ఆయా పరీక్ష కేంద్రాలతో పాటు మీ–సేవ కేంద్రాల్లో ఫీజు చెల్లించుకోవచ్చు. కానీ ఏటా కొందరు దళారులు చాపకింద నీరులా దూర విద్యను వ్యాపారంగా సాగిస్తున్నారు. కొన్ని చోట్ల పరీక్ష కేంద్రాల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకుని అభ్యర్థుల వద్ద అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.


చింతపల్లిలోని దూర విద్య పరీక్ష కేంద్రం

ఉపాధ్యాయుల సహకారం లేకుండా పాస్ కావడం సాధ్యం కాదని భావిస్తున్న అభ్యర్థులు అడిగినంత ఇచ్చుకుంటున్నారు. ఒక్కో పరీక్షా కేంద్రంలో పదో తరగతి 200 మంది, ఇంటర్ 200 మంది పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పిస్తున్నారు. అసలు ఫీజు కంటే రెట్టింపు వసూలు చేయడం ద్వారా రూ. లక్షల్లో అర్జిస్తున్నారు. చింతపల్లి, గూడెంకొత్తవీధిలో దళారుల దందా ఎక్కువగా ఉంది. పరీక్షలు కట్టాలనుకునే అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా కొన్ని బృందాలు గ్రామాల్లో సంచారిస్తున్నాయంటే దూర విద్య వ్యాపారం ఎంత జోరుగా సాగుతుందో వేరే చెప్పనక్కర్లేదు. ఈ విషయమై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే మంచిది.

దళారులను ఆశ్రయించొద్దు



పరీక్షలు రాయాలనుకునే అభ్యర్థులు దళారులను ఆశ్రయించ వద్దు. నేరుగా పరీక్ష కేంద్రాలకు వచ్చి ఫీజు చెల్లించుకోవచ్చు. మధ్యవర్తులను ఆశ్రయించడమే తప్పు. ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలి.

– ముక్కలి గణేశ్వరరావు, ఉపాధ్యాయుడు, బాలుర ఆశ్రమ పాఠశాల, చింతపల్లి

సాక్షి
విశాఖ సిటీ | సోమవారం | ఆగస్టు | 28 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
 1) మన్నార్ సింధుశాఖ
 2) చిలకా సరస్సు
 3) గంగా-బ్రహ్మపుత్ర డెల్టా
 4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
 1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
 2) నౌరా దీవులు – కచ్ తీరం
 3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
 4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
 1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
 3) పులికాట్ సరస్సు
 4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
 i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
 ii) సాగర్ b) కథియవార్ తీరం
 iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
 iv) బైసాలా d) గంగాడెల్టా
 1) i-b, ii-c, iii-d, iv-a
 2) i-c, ii-d, iii-a, iv-b
 3) i-b, ii-d, iii-a, iv-c
 4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
 1) తమిళనాడు 2) కేరళ
 3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
 1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
 3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
 1) వైడా, డయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
 2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
 3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
 4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధు శాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
 1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
 3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
 1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
 2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
 3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
 4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
 1) గంగా 2) కృష్ణా
 3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
 1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
 2) తమిళనాడుకు తూర్పు వైపు
 3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
 4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
 1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
 3) కోకస్ జలమార్గం
 4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
 1) అండమాన్ 2) నికోబార్
 3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
 1) ఎలిఫెంటా 2) నికోబార్
 3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
 1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
 2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
 3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కచ్చల్' దీవి
 4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్లీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
 1) భారత్, పాకిస్తాన్
 2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
 4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
 1) నర్మద 2) తపతి
 3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
 1) పైకారా జలపాతం – కావేరి నది
 2) కుంతాల జలపాతం – కడెం నది
 3) డుడుమా జలపాతం – వంశధార నది
 4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
 1) మహానది 2) కావేరి
 3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
 జలపాతం నదులు
 i) జోగ్ a) సువర్ణరేఖ
 ii) యెన్నా b) కావేరి
 iii) శివసముద్రం c) కృష్ణా
 iv) హుండ్రు d) శరావతి
 1) i-d, ii-a, iii-b, iv-c
 2) i-d, ii-c, iii-b, iv-a
 3) i-d, ii-b, iii-a, iv-c
 4) i-b, ii-a, iii-d, iv-c
21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
 1) మధ్యప్రదేశ్ 2) బిహార్
 3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
 1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
 2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
 3) జొరసొప్పా – కర్ణాటక
 4) చిత్రకూట్ – ఛత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
 1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
 3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
 1) పశ్చిమ బెంగాల్
 2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
 4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
 1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
 3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
 1) మెరీనా బీచ్ – తమిళనాడు
 2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
 3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
 4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
 i) అర్జున a) కేరళ
 ii) చెరాయ్ b) గోవా
 iii) శంకరపూర్ c) గుజరాత్
 iv) గోపినాథ్ d) పశ్చిమ బెంగాల్
 1) i-c, ii-d, iii-b, iv-a
 2) i-d, ii-a, iii-b, iv-c
 3) i-c, ii-a, iii-d, iv-b
 4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
 1) తమిళనాడు 2) గోవా
 3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
 1) మహారాష్ట్ర 2) గుజరాత్
 3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
 1) అండమాన్ దీవులు
 2) నికోబార్ దీవులు
 3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
 1) గంగా డెల్టా 2) లక్షదీవులు
 3) అండమాన్ దీవులు
 4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
 1) తమిళనాడు 2) కేరళ
 3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
 1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
 3) కమొటా దీవి 4) కచ్చల్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
 1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
 3) మలబార్ తీరం
 4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
 1) కెనరాతీరం – కర్ణాటక
 2) మలబార్ తీరం – కేరళ
 3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
 4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
 1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
 3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
 1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
 3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
 1) కళింగ తీరం – ఒడిశా
 2) కోరమాండల్ తీరం – తమిళనాడు
 3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
 4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
 1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
 3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
 1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
 1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
 3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
 1) కర్ణాటక 2) కేరళ
 3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
 1) గుజరాత్ 2) మహారాష్ట్ర
 3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
 1) ఒడిశా 2) తమిళనాడు
 3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
 1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
 3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
 1) సాంబర్ 2) దాల్
 3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
 1) సాంబార్ 2) చిలకా
 3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
 1) రాస్ 2) సుహేళి
 3) పిట్లీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
 1) భారత్, మయన్మార్
 2) భారత్, మాల్దీవులు
 3) భారత్, బంగ్లాదేశ్
 4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
 1) 12 నాటికల్ మైళ్లు
 2) 120 నాటికల్ మైళ్లు
 3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
 1) ఉత్తర అండమాన్ దీవులు
 2) లిటిల్ అండమాన్ దీవులు
 3) గ్రేట్ నికోబార్ దీవులు
 4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
 1) ఉత్తర అండమాన్
 2) మధ్య అండమాన్
 3) దక్షిణ అండమాన్
 4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
 1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
 3) దక్షిణ అండమాన్
 4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
 1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
 3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.



Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.

a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) $x = y$ or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345+?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) − 290
= 738 − 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⇒ 141
∴100% ⇒141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) − (30% of 190 + 40% of 280) = (210 + 140) − (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ ——— (i)
II. $8x + 9y = 34$ ——— (ii)
Equation (i) × 4 − (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 = \text{Rs. } 820$
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. $\text{Req.\%} = \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 − 2434 + 3246 − 2642 = 7456 + ? Or, ? = 24067 − 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7+8+2+4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24+28+32+21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణ బిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి







కుమ్మేసింది

- అల్పపీడనం ప్రభావంతో వర్షం
- జలమయమైన రోడ్లు, వీధులు
- నేడు కూడా వానలు కురిసే అవకాశం




సాక్షి, విశాఖపట్నం : ఊరించి, ఊరించిన వరుణుడు ఆదివారం సాయంత్రం కరుణించాడు. నగరంలో జడివాన కురిపించాడు. కొన్నాళ్ల నుంచి ఆకాశంలో మేఘాలేర్పడుతున్నాయే తప్ప వర్షాలు కురవడం లేదు. ఉపరితలంలో ఏర్పడుతున్న ఆవర్తనాలూ ప్రభావం చూపడం లేదు. ఆదివారం సాయంత్రం వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో పరిస్థితిలో మార్పు వచ్చింది. సాయంత్రం చీకటి పడ్డాక ఒక్కసారిగా ఆకాశం మబ్బులు కమ్ముకుంది. కాసేపటికే జోరున వర్షం మొదలైంది. మధ్యమధ్యలో తెరపినిచ్చినా రాత్రి వరకూ తెరలు తెరలుగా అలా కురుస్తూనే ఉంది. వర్షానికి ఉరుములు, మెరుపులు కూడా తోడయ్యాయి. ఆ సమయంలో గాలులు కూడా ఉధృతంగానే వీచాయి. కుండపోతగా కురిసిన వానకు నగరంలోని రోడ్లు, వీధులు జలమయమయ్యాయి. దీంతో రోడ్లపై వాహనాలు ప్రయాణించడానికి వీల్లేకుండా పోయింది. పల్లపు ప్రాంతాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. భారీ వర్షానికి పలు చోట్ల వినాయక మంటపాలు తడిసి ముద్దయ్యాయి. ఆదివారం రాత్రి వరకు వాల్తేరులో 2.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. సోమవారం కూడా నగరంలో వర్షాలు కొనసాగుతాయని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు చెప్పారు.







ఆదిత్యుడిగా దుర్గాగణపతి



ఆదిత్య గణపతిగా దుర్గా గణపతి, భారీ లడ్డూ




సీతంపేట (విశాఖ ఉత్తర): సీతంపేటలోని దుర్గాగణపతి ఆదివారం ఆదిత్య గణపతి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు నటరాజన్ పర్యవేక్షణలో పండితుల వేదమంత్రాల మధ్య ఉదయం గణపతి హోమం, మహాభిషేకం, సహస్రనామార్చన జరిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం ఆలయల వద్ద పి.అక్కలనాయుడు బృందం ప్రదర్శించిన 'గయోపాఖ్యానం' పౌరాణిక నాటకం ఆహూతులను అలరించింది. సోమవారం శివబాల గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఈవో శేఖర్‌బాబు తెలిపారు. నవరాత్రి ఉత్సవ సేవా కమిటీ ప్రతినిధులు గూడూరు రాజగోపాల్‌రెడ్డి, ఇమంది రమణ,, డి.రాందాస్, పల్లా జగన్నాథరావు, ఎ.విజయ్, ఎం. వెంకటరావురావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దుర్గాగణపతికి 432 కేజీల లడ్డూ

నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దుర్గాగణపతి ఆలయంలో 432 కేజీల లడ్డూ ప్రసాదం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.స్థానిక భక్తుడు కోండ్ర కాశీవిశ్వనాథం, సత్యశారద దంపతులు దుర్గాగణపతికి నైవేద్యంగా భారీ లడ్డూను అందజేసినట్టు ఉత్సవ సేవా కమిటీ ప్రతినిధి ఇమంది రమణ తెలిపారు. సుమారు రూ.80వేల వ్యయంతో భారీ లడ్డూ తయారు చేయించినట్టు తెలిపారు. నవరాత్రులు ఆఖరి రోజుల లడ్డూ వేలం వేస్తామని, వేలంలో వచ్చిన డబ్బుతో వచ్చే నెల 9వ తేదీన భక్తులకు మహాన్నదానం నిర్వహిస్తామని తెలిపారు.

ఆది గణపతిగా సంపత్ వినాయకుడు





కీర్తనలు ఆలపిస్తున్న చిన్నారులు (ఇన్‌సెట్) అలంకరణలో ఆది గణపతి

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఆశీలమెట్ట సంపత్ వినాయగర్ ఆలయంలో ఆదివారం ఆదిగణపతిగా స్వామివారు దర్శనమిచ్చారు. దేవాదాయ, ధర్మదాయ శాఖ ఉపకలెక్టర్, కార్యనిర్వాహణాధికారి ఎస్.జె.మాధవి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు మోహన్ గురుస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం 5 గంటల వరకు గణపతి హోమం, అలాగే 11 గంటల వరకు నాదస్వర కచేరి, ప్రత్యేక అభిషేకాలు, అనంతరం సర్వదర్శనం, 12 గంటలకు నారాయణ సేవ నిర్వహించారు. సాయంత్రం శ్రీశ్రీ మ్యూజిక్ అకాడమి బాల లీల మహోత్సవం కార్యక్రమం ఆహూతులను ఆకట్టుకుంది. స్రవంతి మాతృమండలి వారిచే విష్ణుసహస్రనామం, శ్రీలలిత సహస్రనామం, సామూహిక పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త టి.ఎస్.రాజేశ్వరన్, సిబ్బంది గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సిటీ | సోమవారం | ఆగస్టు | 28 | 2017
సాక్షి

మాస్టార్లు

- గొట్టేటి రవి, చక్రవర్తిలకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు
- వచ్చే నెల 5న అవార్డు అందజేయనున్న రాష్ట్రపతి

దైవ సమానుడు, ఎదురుగా సాక్షాత్కరించే పరబ్రహ్మ గురువు. అందుకే తల్లి దండ్రుల తర్వాత స్థానం గురువుకు దక్కింది. పిల్లలు జన్మనిచ్చిన తల్లిదండ్రుల వద్ద కన్నా పాఠశాలలో ఉపాధ్యాయుని వద్దే ఎక్కువ సమయం ఉంటారు. కాబట్టి విద్యార్థులపై ఉపాధ్యాయుని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులలో జ్ఞానాన్ని పెంపొందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారు. సమాజంలోని దురాచారాలను రూపుమాపడంలో కూడా గురువులు గురుతర బాధ్యతను నిర్వహిస్తున్నారు. అటువంటి ఉపాధ్యాయులే గొట్టేటి రవి, చక్రవర్తి. ఎండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల మాడుగుల మండలం పెంటయ్యపాలెం యూపీ స్కూల్‌కు బదిలీ అయ్యారు రవి. అనకాపల్లి మండలం మారేడుపూడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చక్రవర్తికి, గొట్టేటి రవికి 2016 సంవత్సరానికి గానూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు) :

తను పనిచేసిన పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ ఐదో తేదీన ఉపాధ్యాయల దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతులు మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. రాష్ట్రంలో ఆరుగురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా జిల్లా నుంచి వీరిద్దరు అవార్డు అందుకోనున్నారు. ఈ మేరకు కేంద్ర మానవవనరుల అభివృద్ధిశాఖ నుంచి ఆదివారం ఉత్తర్వులు అందాయి.



నైతిక విద్యను అందిస్తూ...

దేవరాపల్లి మండలం ఎస్.చేనులపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేరి అక్కడ బడి మధ్యలో మానేసిన బడిఈడు పిల్లల్ని బడిలోకి చేర్పించి ఆదర్శంగా నిలిచారు. తర్వాత సబ్బవరం మండలం అంతకాపల్లి, పద్మనాభం మండలం గంధవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ టీచర్‌గా, 2009 ఎండాడ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా అసమాన సేవలు అందించారు. ఇక్కడ 130 మంది విద్యార్థులతో ఉన్న సంఖ్యను 500 మంది వరకూ పెంచగలిగారు.

మరింత బాధ్యతగా..

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు మరింత గురుతర బాధ్యతను పెంచింది. పాఠశాల, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన సేవలు గుర్తింపును తెచ్చాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు, సాటి ఉపాధ్యాయులు సహకారం మరవలేనిది. ఆయా పాఠశాలలో పరిధిలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఆదర్శ, సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత శక్తిని ఇచ్చింది.

- గొట్టేటి రవి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

దాతల సహకారంతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా అభివృద్ధి పరిచి ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. అన్ని వర్గాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల పట్ల ఆకర్షితులుగా చేయడంలో, విద్యార్థుల్లో జాతీయ భావం, దేశభక్తి, పర్యావరణం పట్ల అవగాహన పెరగడానికి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జేవీఎస్ ఫౌండేషన్, రోటరీ క్లబ్ మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రజలు, యువసేన సేవా యూత్ సహకారం తీసుకొని మౌలిక సదుపాయాలు సమకూర్చారు. అదనపు తరగతులు, ఆర్‌వోప్లాంట్, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు.

విద్యార్థుల్లో కళానైపుణ్యానికి పునాది

సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి విద్యార్థులను కళారంగం వైపు ఆకర్షితులను చేశారు. విద్యార్థులకు కేవలం చదువు, ఆటలే కాకుండా నాటక రంగంవైపు ఆకర్షితులను చేశారు. ఆరు నెలలపాటు రంగస్థల నాటక ప్రముఖులతో విద్యలో ఒక సబ్జెక్టుగా చేసి శిక్షణ ఇప్పించారు. బాలల నాటక రంగంలో ఎండాడ పాఠశాల విద్యార్థులను రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. బంగారు నంది అవార్డులు గెలుచుకున్నారు. రవీంద్రభారతి, కళాభారతి, దక్షిణభారత సైన్స్ నాటకోత్సవాలు, రాష్ట్ర బాలల నాటోత్సవాలు వంటి ప్రదర్శనలో అవార్డులు పొందడానికి కార్యోన్ముఖుడుగా నిలిచారు. రవి జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలకు ప్రత్యేక వెబ్‌సైట్

ఎండాడ పాఠశాలను రాష్ట్ర స్థాయిలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించే విధంగా పాఠశాలకు వెబ్‌సైట్‌ను సృష్టించి తమ పాఠశాల విద్యా సమాచారంతోపాటు జిల్లా విద్యా సమాచారాన్ని సైతం ఆ వెబ్‌సైట్‌లో నిక్షేప్తం చేసి కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారుల మన్ననలు పొందారు.


పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న రవి

ప్రత్యేక శైలిలో విద్యాబోధన

అనకాపల్లి: మండలంలోని మారేడుపూడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎర్రా చక్రవర్తి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.

ఎర్రా చక్రవర్తి 1998 డీఎస్సీలో కోటవురట్ల మండలం రాచపల్లి మండల పరిషత్ పాఠశాలలో టీచర్‌గా విధుల్లో చేరారు. తాను చెప్పే పాఠాలు విద్యార్థులకు చేరడమే లక్ష్యంగా ఆయన కృషి చేశారు. వినూత్నంగా బోధించడం వల్ల విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి పెరిగింది. ఆకర్షితులైన ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆయన పనిచేసే పాఠశాలలో చేరారు. ఇలా విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంలో ఆయన విశేష కృషి చేశారు.

మారేడుపూడి ఎలిమెంటరీ పాఠశాలలో..

ఆయన 2012లో అనకాపల్లి మండలంలోని మారేడుపూడి ఎలిమెంటరీ పాఠశాలకు బదిలీపై వచ్చినప్పుడు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 17 మంది మాత్రమే ఉండేది. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున పాఠశాలను ఎత్తివేస్తారనే ప్రచారం ఉన్న సమయంలో విద్యార్థుల తల్లిదండ్రుల్లో చక్రవర్తి చైతన్యం తీసుకువచ్చారు. ఆయన కృషితో వారి సంఖ్య 47కు చేరింది. మరో అదనపు పోస్టు మంజూరైంది.

పప్పెట్‌షో బోధనపై శిక్షణ

న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రైమరీస్థాయి సీసీఆర్టీ పప్పెట్‌షో ద్వారా విద్యాబోధనపై శిక్షణ పొందారు. అదే విధంగా అస్సాంలోనూ శిక్షణ పొందారు. 2012లో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. 2013లో అనకాపల్లి మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. 2016లో సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ప్రభుత్వ విద్యారంగంలో కీలకమైన ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడంలో చక్రవర్తి చేస్తున్న కృషికి తాజాగా జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఇదిలా ఉండగా చక్రవర్తి పనిచేస్తున్న మారేడుపూడి పాఠశాలలో గత నవంబర్ నుంచి క్షీర వాహిని కార్యక్రమంలో భాగంగా 15 మంది దాతల సహకారంతో విద్యార్థులకు పాలను అందిస్తున్నారు.



తల్లి స్ఫూర్తితో..

మేము ఇద్దరు అన్నదమ్ములం. నేను రెండో తరగతి చదువుతున్నప్పుడు తండ్రి చనిపోయారు. తల్లి ఇందుమతి ప్రైవేట్ కాన్వెంట్‌లో పనిచేస్తూ మమ్మల్ని చదివించారు. రెండేళ్ల తరువాత నాన్న ఉద్యోగం అమ్మకు వచ్చింది. ఆమె స్ఫూర్తితోనే టీచర్‌గా మంచి ఫలితాలు సాధిస్తున్నాం.

- ఎర్రా చక్రవర్తి, మారేడుపూడి ప్రాథమిక పాఠశాల, అనకాపల్లి మండలం


క్షీరవాహిని కార్యక్రమంలో పాలు అందజేస్తూ...

కిచెన్ క్వీన్ ముఖర్జీ

- విశాఖ వంటల మహారాణిగా కిరీటం
- సందడిగా పోటీలు


విశాఖ వంటల మహారాణి ముఖర్జీకి కిరీటం పెడుతున్న జేసీ సృజన


వంటకాలను రుచి చూస్తూ...

తందూరి ఘుమఘుమలు..నోరూరించే కొరమీను పులుసు..మతిపోగొట్టే నాటుకోడి కూర..చెబుతుంటేనే నోరూరుతోంది కదూ...ఈ వంటకాలన్నీ ఒకచోట డిష్‌లో చేరితో వరెవ్వా...ఇంకేంకావాలి.. ది హిందూ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వంటల పోటీలు నోరూరించాయి. నాన్ వెజ్, వెజ్ విభాగల్లో నిర్వహించిన ఈ వంటల పోటీల్లో సుమారు 200 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ సృజన మాట్లాడుతూ నగరంలో ఇంత మంది మహిళలు తమ తమ వంటలతో ప్రదర్శనలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఒక్క ఆంధ్రా వంటకాలే కాకుండా పలు రాష్ట్రాల వంటకాలతో పోటీలో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఇలాంటి పోటీల వలన ఒకరికి బాగా వచ్చిన వంట మరొకరు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కట్టెల పొయ్యిపై చేపల పులుసు వండిన ఎం. ముఖర్జీకి విశాఖ వంటల మహారాణి కిరీటం లభించింది. ఈ పోటీల్లో మూడు విభాగాల్లో మూడేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైభవ్ చైర్ పర్సన్ మనోజ మల్లిక గ్రంధీ తదితరులు పాల్గొన్నారు.

- బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు)


తాము తయారు చేసిన వంటకాలతో మహిళలు





సీన్ అదిరింది



ట్రాఫిక్ నిబంధనలపై యువతి స్కిట్


రెడీ..వన్..టూ..త్రీ...: బైక్ రైడింగ్ సిద్ధంగా...


ప్రయాణం..ప్రమాదం


ట్రిపుల్ రైడ్

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు) :

బైక్ పడిపోయింది. ఓ యువతి తల పగిలి రక్తం మడుగులో కొట్టుమిట్టాడుతోంది. యువతీకువకులు చుట్టూ చేరి సపర్యలు చేస్తున్నారు. బీచ్‌కు వచ్చినవారంతా ఇది చూసి అయ్యో పాపం అంటూ గుమిగూడారు...కట్ చేస్తే హెల్మెట్ ధరించాలంటూ ప్లకార్డులు ప్రత్యక్షమయ్యాయి. దీంతో ఇదంతా ట్రాఫిక్ అవగాహనలో భాగమని గుమిగూడిన వారంతా ఊపిరి పీల్చుకున్నారు. బీచ్ రోడ్డులో ఆదివారం జూమ్ కార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనపై మన్నేక్విన్ ఛాలెంజ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర డీసీపీ ఫకీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సందర్భాలు ఎలా ఉంటాయో ప్రదర్శన ద్వారా తెలియజెప్పారు. యువత బైకు రైడింగ్‌లంటూ ప్రాణలమీదకు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బైకుపై ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం, డ్రైవింగ్ చేస్తూ సెల్ఫీలు తీసుకోవటం, ఫోన్లో మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తమ స్కిట్ల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఆదాయ శాఖ కమిషనర్ రవిశంకర్, త్రీ టౌన్ సీఐ వెంకటరావు, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సెల్‌ఫోన్ మాయలో రోడ్డు దాటుతూ..


మైనర్ డ్రైవింగ్ నేరం


అధిక వేగంతో వచ్చి ప్రమాదానికి గురైన యువతి (స్కిట్‌లో భాగం)


మద్యం తాగుతూ.. వాహనం నడపడం